AL - HiLaL

నెలవంక

రంజాన్ హిజ్రీ శకం 1433

Vol 8, Issue: 70 August - 2012

nelavankaonline.com مجلة الهلال (باللغة التلغوية) - ملحق مجلة البشرى



అది

సహనానికి పరీక్ష

సమరానికి జ్వాలిక

IPC
لجنة التعريف بالإسلام
ISLAM PRESENTATION COMMITTEE
جمعية النجاة الخيرية

جمعية النجاة الخيرية

august 2012.indd 1 8/1/12 1:02 PM

برعاية

الأمانة العامّة للأوقاف

Da'wah is our Responsibility..!

COOPERATE WITH US

in this Noble Task



మా సందేశం.....

అల్లాహ్ వైపు ఆహ్వానం.....

దాన్ని మాతోపాటు అందజేయండి

- మేము 14 భాషల్లో ఇస్లామీయ ప్రసార సాధనాల్ని మరియు వేర్వేరు భాషలుమాట్లాడే 75 మంది బోధకుల్ని మీకు అందజేస్తాము.
- ఇస్లాం ధర్మ స్వీకార ప్రకటన ఏర్పాటు
- ధార్మిక శిక్షణా తరగతులు, ఖుర్ఆన్ ప్రబోధనా తరగతులు, అరబీ భాష నేర్పించే సౌకర్యం కలుగజేస్తాము.
- ముస్లిమేతర సోదరుల కొరకు ఇస్లామీయ సాహిత్యాన్ని వారి స్వస్థలానికి చేరవేస్తాము.
- జాప్రో నుంచి మొదలు వఫ్రా వరకు 15 బ్రాంచీలు గలవు

IPC
لجنة التعريف بالإسلام
ISLAM PRESENTATION COMMITTEE
جمعية النجاة الخيرية

لجنة الدعوة الإلكترونية
Electronic Da'wah Committee
EDC

IPCWEBTV | @IPCKW | GROUP/IPCKW

97600074 : الخط الساخن 22444117 | اتصل نصل

www.ipc.org.kw ... رحمة للعالمين

Al-Wafrra	Al-Solibekat	Saad al-abdullah	Al-Kaeraoan	Al-Ishbelea	Al-Omarea	Al-Khaseer	Al-Roudaa	Al-Salmiya	Al-Sabahia	Al-Khaitan	Al-Mangaf	Al-Jahraa	Main Branch
23810308	24870920	24531598	24667370	24384917	24718062	24562844	22511301	25733263	23620332	24711141	23723002	24558830	22444117
66640206	97244497	97286888	97299962	97233356	94449856	97223301	90005517	97541315	66500590	99868285	97599699	99313514	97600074

8/1/12 1:02 PM
august 2012.indd 2

NELAVANKA

సామాజిక, సాంస్కృతిక, సందేశాత్మక మాస పత్రిక

AL-HiLaL

నెలవంక

మాస పత్రిక

(AL-HILAL MONTHLY)

Vol 8, ISSUE: 70

AUGUST - 2012

CHIEF PATRON
Muhammad Ismail Ansari

GENERAL SUPERVISION
Khalid Al-Sab'a

EDITOR
Syed Abdus Salam Omeri

ASSOCIATE EDITOR
Sk. Habeebur Rahman Jamaee

EDITORIAL BOARD
Sk. Abdus Salam Omeri
Sk. MOHAMMED SALEEM JAMAEE
Sk. Muhammad Bilal

PHONE
Syed Abdus Salam Omeri
97266676

FAX
22400057

P.O.BOX: 1613
SAFAT-13017, KUWAIT

PUBLISHED BY

IPC
ISLAM PRESENTATION COMMITTEE

Islam Presentation Committee
Kuwait
www.ipc.org.kw

مؤسسة زخرف للدعاية والإعلان
Zukhruf Advertising Agency

www.zukhruf.net

ఈ సంచికలో....



జకాత్ వ్యవస్థ




ఇస్లాం ధర్మ సౌందర్యం




ఇస్లాం ముస్లిం జిహాద్ వాస్తవికత

భారత స్వాతంత్ర్యోద్యమంలో ముస్లింల త్యాగపూరిత పాత్రను వివరిస్తూ తెలుగులో పలు గ్రంథాలను రచించిన ప్రముఖ చరిత్ర కారుడు సయ్యద్ నశీర్ అహ్మద్ ప్రస్తుతం స్వాతంత్ర్య సమర యోధుల చిత్రపటాలతో 'చరితార్థులు' అను అల్బమ్ తీసుకొచ్చే ప్రయత్నంలో ఉన్నారు. 1757 నుండి 1947 వరకు సాగిన బ్రిటష్ వ్యతిరేక పోరాటాలలో పాల్గొన్న భారత ఉప ఖండంలోని 150 మంది స్వాతంత్ర్య సమరవీరుల చిత్రపటాలతో 'A4' సైజులో రూపొందుతున్న ఈ అల్బమ్‌లో ప్రతి యోధుని సంక్షిప్త వివరాలను తెలుగు, ఆంగ్ల భాషల్లో పేర్కొనడం విశేషం. పదిహేను ఏండ్లుగా సాగిన అన్వేషణ, అధ్యయనం, సేకరణ ఫలితంగా తాను కూర్చుకున్న చిత్రాలను రూపొందించి అందిస్తున్న ఈ 'చరితార్థులు' అల్బమ్‌కు నశీర్ అహ్మద్ ఆంగ్లంలో 'ఇమ్మెర్టల్స్' అని నామకరణం చేశారు. 2012 చివరికల్లా పూర్తి స్థాయిలో ప్రచురితం కానున్న ఈ అల్బమ్‌లో చేర్చదగిన స్వాతంత్ర్య సమరయోధుల చిత్ర పటాలు, ఫోటోలు కలిగియున్న మిత్రులు naseerahmedsyed@gmail.comనకు పంప గలరు. ఈ విషయమయి ఆసక్తి గల 'నెలవంక' పాఠక మిత్రులు నశీర్ గారితో 00919440241727కు సంప్రదించగలరు.



అది సహనానికి ఏలిక సమరానికి జ్వాలిక	2
జకాతు వ్యవస్థ	3
ఇస్లాం ధర్మ సౌందర్యం	4
స్వర్గధామం	6
పాప కార్యాల పట్ల అప్రమత్తత అవసరం	8
ప్రథమ ధర్మ ఖలీఫా అబూ బకర్ (ర)	9
అందరివారు ముహమ్మద్ (స)	10
ఇస్లాం ముస్లిం జిహాద్ వాస్తవికత	11
కవితా కుసుమాలు	12
ముస్లిం జీవితానికి సంబంధించిన..	13
ముస్లిం వ్యక్తిత్వ వికాసానికి సూత్రాలు	14
ఐపిసి వార్తలు	16
నరకకూపం	18

كلمة العدد - أثر الزكاة علي المجتمع - محاسن الإسلام - الجنة ونعيمها - أثر المعاصي علي الفرد والمجتمع (من الهند) - رجال حول الرسول صلي الله عليه وسلم - كافة للناس بشيرا و نذيرا - معنى الإسلام والمسلم والجهاد - نشيد (من الهند) - عقيدة المؤمن - ثماني نصائح - نظام الأسرة في الإسلام - أخبار اللجنة - النار و جحيمها - أحكام العيد





అది సహనానికి పీలిక సమరానికి జ్వాలిక

అది 20వ శతాబ్ది చివరి రోజుల మాట. సోవిట్ యూనియన్ అఫ్గానిస్తాన్ మీద మెరుపుదాడులు చేస్తూ ఉంది. పేలుడు పదార్థాలు మోసే ఫ్లైట్లు విచక్షణారహితంగా పసిపిల్లపై, అమాయక ప్రజలపై బాంబుల వర్షం కురిపిస్తున్నాయి. అటు బోసినియా లో ముస్లిం పౌర సంహారానికి పథకాలు వేస్తున్నారు. వయోభేదం లేకుండా కుత్తుకల్ని కోసి పారేస్తున్నారు. ఫాలస్తీనా మీద ఇస్రాయీల్ డేగ కళ్ళు పడ్డాక అక్కడి పసికూనలకు కంటి మీద కునుకు కరువయింది. ఇరాక్ మరియు ఇరాన్ పరస్పరం సోదరులు అన్న విషయం విస్మరించి తీవ్రంగా కలహించుకుంటున్నాయి. ముస్లిం సముదాయపు తన, మాన, ధనాలకు విలువ లేకుండా పోయింది. భూమి అత్యంత విశాలంగా ఉండి కూడా ఏకేశ్వరోపాసకులకు చోటు లేదా? అన్నంత దుర్భర స్థితి ఏర్పడింది. అప్పుడే ఒక చమత్కారం జరిగింది. ధీరశాంతులయిన గుప్పెడు సేనల చేతిలో అతి పెద్ద శక్తి పరాభవం పాలయింది, అవమానం పాలయిన శత్రు సేనలు వెన్నుచూపి పారిపోయాయి. ఇది ఇలా ఉండగా మరో వైపు వివిధ దేశాల్లో ఇస్లాం ప్రియులకు స్పష్టమయిన విజయాలు లభించనారంభించాయి. తళుక్కున మెరిసిందొక ఆశాకిరణం. అది మానవ శ్రేయానికి శుభోదయం కాగలదన్న ఆశ చిగురించింది. మరొక్కసారి ఇస్లాం **'రాజకీయ శక్తి'**గా విశ్వవేదిక మీదకు రానున్నదన్న నమ్మకమూ బలపడింది. వివేచనాపరులు, మేధావులు 21వ శతాబ్దం **'ఇస్లామీయ శతాబ్దం'** కానున్నదని భవిష్యవాణులూ విన్పించారు. అయితే, ఓ సంఘటన జరిగింది. కన్న కలలన్నీ ఒక్కసారిగా కుప్పకూలాయి. పెంచుకున్న ఆశలన్నీ ఒంటి స్థంభం మేడలా నేలకొరిగాయి.

సెప్టంబరు 11 సంఘటన తన ప్రభావం చూపనే చూపింది. అంచనాలకు మించిన ఫలితాల్ని రాబట్టింది. అప్పటి మీడియా ప్రచార ప్రభావం ఎంత వరకు వెళ్ళిందంటే, ఇప్పటి వరకు కూడా గల్లీలో పల్లీలమ్ముకునే పేద ముస్లింని, పాఠశాలలో చదుకునే బాలబాలికల్ని, నిండు వస్త్రాలు ధరించే ముస్లిం మహిళల్ని సయితం అనుమానాస్పదంగా చూసే, చూపించే గడ్డు దినానలొచ్చాయి. ముస్లిం జనాల నుండి వారి హక్కులన్నింటితోపాటు వాక్కు స్వాతంత్ర్యం కూడా లాక్కోబడింది. చరిత్ర మళ్ళీ పునరావృతం అయింది. మళ్ళీ అదే దమనకాండ, దహనకాండ అనేక దేశాల్లో విలయతాండవం చేస్తోంది. అటుకుల్లా మానవ బ్రతుకుల్ని దంచివేసే ఆట ఊపందుకుంది. అఫ్గాన్ నుండి మొదలయిన అది, ఇరాక్‌కు ప్రాకి, ప్రస్తుతం సీరియా, ఫాలస్తీనాలలో నిరసన ర్యాలీల స్థాయికి చేరుకుంది. కొన్ని లక్షల ప్రాణాలను బలిగొన్న నేరం దానిది. ఇటు ఈజిప్టు స్థితి అంతంత మాత్రామే ఉంది. ఒక గాయం మానిందో లేదో మరో గాయం అయింది. బర్మాకు చెందిన అరాకాన్ ముస్లింలు మరొక్కసారి బౌద్ధ దహన నీతికి బలవుతున్నారు. అక్కడి ప్రభుత్వ నిరంకుశత్వానికి ఇప్పటి వరకు దారుణ హత్యకు గురైన ఆమ్ ఆద్మీ సంఖ్య 50 వేలకు పైచిలుకే. అయినా ఏమి జరగనట్టు ప్రపంచ మీడియా మౌనం పాటిస్తోంది. అతి స్వల్పమయిన అంశాల మీద గంటల తరబడి చర్చించే మీడియా, మానవ హక్కుల సంఘాల నోళ్ళకు తాళం పడి ఉంది. పట్టపగలు ప్రత్యక్షంగా జరుగుతున్న ఈ ఘోరాలు వారి కంట పడటం లేదు. దూరాన ఉన్న సవూదీ ఆ పీడిత ప్రజల కోసం తమ దేశపు ద్వారాలు తెరచినా, ప్రక్కనే ఉన్న బంగ్లాదేశ్ ప్రభుత్వం వారికి ఆశ్రయం ఇచ్చేందుకు నిరాకరించింది. ఇవి నేడు ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు ఎదుర్కొంటున్న పరిస్థితులు.

తరుణోపాయం కోసం ముస్లింలందరూ ఎదురు చూస్తున్న క్లిష్ట స్థితిలో మరొక్కమారు రమజాను మాసం ముస్లిం సముదాయంపై కారుణ్య మేఘమయి వాలింది, ఈ శుభమాసంలో ముస్లిం సముదాయానికి లభించిన విజయాలు అగణ్యం, అశేషం. ధర్మాధర్మాలకి మధ్య గీటురాయిగా నిలిచిన బద్ర్ సంగ్రామం మొదలు ఇమాదుద్దీన్ జన్గీ శిలువ క్రూసెడులపై విజయకేతనాన్ని ఎగుర వేసేంత వరకు ఈ మాసపు సత్య సమర స్మృతులు ఎన్నో. వాస్తవం ఏమిటంటే, పరీక్షలు, ఇక్కట్లు, ఇబ్బందులు ఈ సముదాయపు అంతర్భాగాలు. అది సహనానికి ఏలిక. సమరానికి జ్వాలిక. దాని చరిత్రలో సమస్యల సునామీలు, పరీక్షల తుఫానులు సదా ఉంటూనే వచ్చాయి. అయినా చరిత్ర ఇచ్చే సాక్ష్యం - ఈ సముదాయం పడుతూ పడుతూ కూడా లేచింది. మరణశయ్యపై చివరి శ్వాస లెక్కిస్తున్నది అని అందరూ అనుకున్న అత్యంత నాజూకు సమయంలో కూడా అది నిండు యవ్వనాన్ని సంతరించుకొని విజయభేరి మోగించింది. కారణం - ప్రతి ఎడారి తర్వాత ఖచ్చితంగా ఒక ఉద్యాన వనం ఉంటుందని, ప్రతి తమస్సు తర్వాత ఉషస్సు తన పూర్తి శోభతో కొలువుదీరి ఉంటుందని ఈ సముదాయపు ప్రజల ప్రగాఢ నమ్మకం. కాబట్టి శుభప్రదమయిన ఈ నెల మన జీవితాల్లో విప్లవ జ్యోతియై వెలగాలి. విప్లవం అన్నది మనలోని ప్రతి వ్యక్తి తన్నుతాను మార్చుకోవాలి, గొప్పగా మలచుకోవాలి అన్న ఆత్మపరిశీలనతోనే వస్తుంది. **"నిజంగా అల్లాహ్ కూడా ఆ జాతి దుస్థితిని మార్చడు. ఏ జాతి అయితే తన మనోమయ స్థితిని మార్చుకోదో". (అర్రాద్:11)** అని అల్లాహ్ సెలవిచ్చిన మాట అక్షర సత్యం అని ఎరిగిన మనం ఒకటి రెండు చోట్ల లభించిన పైపై ఫలితాలతో తృప్తి పడక దీర్ఘప్రణాళికలతో సుదీర్ఘ కాలం పరిశ్రమించేందుకు సిద్ధమవ్వాలి. శిష్టరక్షణ, దుష్ట శిక్షణ కోసం ఆత్మ వంచన లేకుండా కష్టపడాలి. ఇస్లాంను అనేక మార్గాలననుసరించి అనుమానాస్పదంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారన్న మాట నిజమే కావచ్చు; కానీ...

'సముద్రానికి చమురు పూస్తే జిడ్డు పడుతుందా?
హిమనగానికి బొగ్గు పూస్తే నల్లబడుతుందా?'

మరి పోరాడుతూ పోరాడుతూనే ఉండాలి మనం. అంతిమ శ్వాస ఆగే వరకు. పోతూ పోతూ ప్రేమను పంచాలి మనం. లోక శాంతి, విశ్వ కళ్యాణం సిద్ధించే వరకు.

అబ్దుస్సలాం

august 2012.indd 2 8/1/12 1:03 PM

జకాత్ వ్యవస్థ

- అబుల్ ఇర్ఫాన్

ఇస్లాం సౌధానికి ఉండే అయిదు మూల స్తంభాల్లో విశ్వాస ప్రకటనం, నమాజు తర్వాత **'జకాత్'** మూడవ మూలస్తంభంగా ఆరాధనా విధుల్లో రెండవ మూలస్తంభంగా పరిగణించబడింది. ఖుర్‌ఆన్‌లో కనీసం 32 చోట్ల నమాజుతోపాటు జకాతు ప్రస్తావన వచ్చింది. దీన్ని బట్టి జకాతుకు ఎంత ప్రాముఖ్యం ఉందో తెలుస్తుంది. ఖుర్‌ఆన్ అనేక చోట్ల నమాజ్, జకాత్‌లను గురించే ఎక్కువ ప్రస్తావించడం గమనిస్తే, మొత్తం దైవారాధనల్లో వీటి విశిష్ఠత ఏపాటిదో గ్రహించగలం. ఖుర్‌ఆన్‌లోని సూక్తులు చదవండి: **"(సత్యాన్ని) విశ్వసించి సదాచార సంపన్నులయి నమాజును నిర్వహిస్తూ, జకాతును చెల్లిస్తూ ఉండేవారికి వారి ప్రతిఫలం వారి ప్రభువు వద్ద సిద్ధంగా ఉంది. వారికి ఎలాంటి భయంగాని, దుఃఖంగాని ఉండదు".** (అల్ బఖరా: 277)

"వారు నమాజ్ స్థాపిస్తారు; జకాత్ చెల్లిస్తారు; అల్లాహ్‌కు తప్ప మరెవరికీ భయపడరు. అలాంటివారే సన్మార్గంలో నడుస్తారని ఆశించబడుతుంది". (తౌబా: 18)

"విశ్వసించిన స్త్రీలు, పురుషులంతా ఒకరికొకరు స్నేహితులు, శ్రేయోభిలాషులు. వారు మంచి విషయాలు బోధిస్తారు. చెడు విషయాల నుండి వారిస్తారు. నమాజును స్థాపిస్తారు. జకాత్‌ను నెరవేరుస్తారు. అల్లాహ్ పట్ల, ఆయన ప్రవక్త పట్ల వినయవిధేయతలతో మసలుకుంటారు. వీరిపైనే అల్లాహ్ కారుణ్యం వర్షిస్తుంది". (అత్తౌబా: 71)

ఇస్లాం మానవులపై ముఖ్యంగా రెండు రకాల బాధ్యతలు మోపుతోంది. 1) దేవుని హక్కులు. 2) దాసుల హక్కులు. నమాజ్ మనిషిని దేవుని హక్కులు నెరవేర్చేందుకు సమాయత్తపరుస్తుంది. జకాత్ దాసుల హక్కులు నెరవేర్చడం గురించి బాధ్యతాభావాన్ని జనింపజేస్తుంది. కనుకనే జకాత్ చెల్లించనివారిని ఖుర్‌ఆన్ తీవ్రంగా మందలిస్తుంది: **"పరలోకాన్ని తిరస్కరించి జకాత్ (విధి) నెరవేర్చని బహుదైవారాధకులకు వినాశనం రాసి పెట్టి ఉంది".** (ఖుర్‌ఆన్-41: 6,7)

దేవుడు మానవునికి ఈ లోకంలో అనేక రకాల సంపదలు ప్రసాదించాడు. అందు కతను అల్లాహ్‌కు కృతజ్ఞుడయి ఉండటంతోపాటు, ఆ సంపదలో కొంత భాగం నిరుపేదలక్కూడా అంజేయాలి. స్తోమత కలిగినవారు తమ ధన కనక వస్తు సంపదల నుండి ప్రతి సంవత్సరం రెండున్నర శాతం చొప్పున తీసి ఖుర్‌ఆన్‌లో పేర్కొనబడిన 8 రకాల ప్రజలకు ఇవ్వాలి. దీన్ని జకాత్ అంటారు.

అంతే కాకుండా వారు ధాన్యం, అపరాలు, పండ్లు, కూరగాయలు తదితర భూ ఉత్పత్తుల నుండి కూడా జకాత్ తీయవలసి ఉంటుంది. దాన్ని **'ఉష్ర్'** అంటారు. అయితే 'ఉష్ర్' ఏడాదికి ఒకసారి మాత్రమేగాక, సంవత్సరానికి ఎన్ని సార్లు పండితే అన్నిసార్లు తీయాల్సి ఉంటుంది. ఖుర్‌ఆన్‌లో ఇలా ఉంది: **"విశ్వసించినవారలారా! మీరు సంపాదించిన దానిలో, మేము నేల నుండి మీ కోసం ఉత్పత్తి చేసిన దానిలోనూ శ్రేష్ఠమయిన దాన్ని దైవమార్గంలో ఖర్చు చేయండి". (బఖరా: 267) "పంట కోతకు వచ్చినప్పుడు అందులో నుంచి అల్లాహ్ హక్కు కూడా నెరవేర్చండి. దుబారా చేసేవారిని అల్లాహ్ ప్రేమించడు".** (దివ్యఖుర్‌ఆన్-6: 141)

జకాత్ వ్యవస్థ వాస్తవానికి సమాజంలో ప్రజలకు ఆర్థిక న్యాయాన్ని చేకూర్చే అపురూప సాధనం. ఇది ప్రజల హృదయాల నుండి స్వార్థం, సంకుచితత్వం, పిసినారితనం, పేరాశ, అసూయ, ద్వేషం, కాఠిన్యం, దోపిడి లాంటి వినాశకర భావాలను తీసేసి వాటి స్థానంలో ప్రేమ, పరోపకారం, త్యాగం, సానుభూతి, శ్రేయోకామన, సహకారం, స్నేహశీలత, చిత్తశుద్ధి, ఔదార్యం వంటి సద్భావాలను పెంపొందిస్తుంది. జకాత్ ప్రభుత్వాలు ప్రజలపై విధించే పన్ను లాంటిది కాదు. ఇదొక ధన సంబంధమైన దైవారాధన. జకాత్ వ్యవస్థ వల్ల వ్యక్తికి, సమాజానికి అత్యున్నత నైతికత, ఆధ్యాత్మిక ప్రయోజనాలు ఒనగూడుతాయి. ఒక్క మాటలో చెప్పాలంటే, ఇస్లాం శారీరక ఆరాధనలతోపాటు ధన సంబంధమయిన ఆరాధనలకు ముఖ్యంగా జకాత్‌కు ఎంతో ప్రాముఖ్యం ఇస్తుంది. మనిషికున్న సంపదలో తనకంటే దిగువ స్థాయిలో ఉండే జనాలకు ఒక ఖచ్చితమైన హక్కు ఉంటుంది. ఇక్కడ్నుంచే ఇస్లామీయ అర్థశాస్త్రానికి పునాదులు ప్రారంభమవుతాయి.

జకాత్ వ్యవస్థ వాస్తవానికి సమాజంలో ప్రజలకు ఆర్థిక న్యాయాన్ని చేకూర్చే అపురూప సాధనం. ఇది ప్రజల హృదయాల నుండి స్వార్థం, సంకుచితత్వం, పిసినారితనం, పేరాశ,అసూయ, ద్వేషం, కాఠిన్యం, దోపిడి లాంటి వినాశకర భావాలను తీసేసి వాటి స్థానంలో ప్రేమ, పరోపకారం, త్యాగం, సానుభూతి, శ్రేయోకామన, సహకారం, స్నేహశీలత, చిత్తశుద్ధి, ఔదార్యం వంటి సద్భావాలను పెంపొందిస్తుంది. జకాత్ ప్రభుత్వాలు ప్రజలపై విధించే పన్ను లాంటిది కాదు. ఇదొక ధన సంబంధమైన దైవారాధన.



august 2012.indd 3 8/1/12 1:03 PM



– శాంతి ప్రియ

ఇస్లాం ధర్మ సౌందర్యం

ఈ ప్రపంచం ఒక మాయా వస్తువు. ఇక్క వాస్తవంకన్నా ఊహ కే ఎక్కువ ఆకర్షణ ఉంది. సత్యవంతులు చెప్పే అక్షర సత్యాలను నమ్మేవారి సంఖ్యకూడా తక్కువే. నరుడు, పామరుడు, ప్రవరుడు ఆడి తప్పేవారి మాటలనే గుడ్డిగా నమ్ముతాడు. ఇక్కడ మనకు అడుగడుగునా పుట్టగొడుగుల్లా కానవచ్చే సిద్ధాంతాలు కాల్పనిక మయినవి, అసంపూర్ణమయినవి. నిజం-మనిషి మరియు అతని కి ప్రాప్తమయి ఉన్న జ్ఞానమే అసంపూర్ణమయినప్పుడు అతను ప్రతి పాదించే రాతారీతులు సంపూర్ణం ఎలా కాగలవు? వాస్తవం ఏమి టంటే పరిపూరర్ణుడు, పరిశుద్ధుడు నిజదైవమయిన అల్లాహ్ మాత్రమే. సృష్టిమొత్తంలో శ్వాస పీల్చే వాటన్నింటిలో మాట్లాడే వారందరిలో పరమ సత్యవంతుడు అల్లాహ్. ఆయన ఇలా సెలవిస్తున్నాడు: "అల్లాహ్‌కంటే సత్యమయిన మాట పలికేదెవరు?" (అన్నిసా: 122)

అనంత దయాసాగరుడు, అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ కరుణించి మనందరికి అనుగ్రహించినదే అంతిమ దైవగ్రంథం ఖుర్‌ఆన్, అంతిమ దైవ ప్రవక్త ముహమ్మద్ (స). ఈ రెంటి మేలు కలయికే ఇస్లాం. అల్లాహ్ ఇలా ప్రకటించాడు:**"ఈ రోజు మీ కొరకు మీ ధర్మాన్ని పరిపూర్ణం గావించాను. మీపై నా అనుగ్రహాన్ని పూర్తి చేశాను. ఇంకా ఇస్లాంను మీ జీవన ధర్మంగా సమ్మతించి ఆమోదించాను".**

(అల్ మాయిదా: 3)

"అల్లాహ్ ఈ వాగ్దానం సత్యమైనది". (అన్నిసా: 122)

దైవ దాసులారా! ఇస్లాం ధర్మం కొందరు భావిస్తున్నట్లు మహమ్మదీయ మతమూ కాదు; ముస్లింలు ముహమ్మదీయులూ (ముహమ్మద్‌ను దైవంగా భావించి కొలిచేవారూ) కారు. ఇస్లాం – అది మానవాళి మార్గదర్శకం నిమిత్తం ఆవిర్భవించిన 1 లక్ష 24 వేల మంది ప్రవక్తల ధర్మం. అది ఒక కాలానికో, ఒక ప్రాంతానికో, ఒక భాషకో, ఒక జాతికో పరిమితమ యిన ధర్మం కాదు. దైవ ప్రవక్తలు తమ తమ కాలాల్లో, తమ తమ జాతులకు బోధపరచిన ధర్మమే ఇస్లాం. కాకపోతే దైవ అంతిమ ప్రవక్త ముహమ్మద్ (స) ద్వారా ఇది మానవాళికి సంపూర్ణంగా అందజేయబ డింది. అనాదిగా మానవాళి మొత్తానికి ఆ నిజ దైవం నిర్దేశించిన ఈ ధర్మంలో మూడు మౌలికాంశాలున్నాయి. **1) తౌహీద్** (దేవుని ఏకత్వం). **2) రిసాలత్** (దైవదౌత్యం). 3) **ఆఖిరత్** (పరలోకం). ఈ మూడు మౌలికాంశాల్నే ప్రవక్తలందరూ మానవాళికి ప్రబోధించారు.

ఈ సత్యధర్మాన్ని అడ్డుకునే ప్రయత్నం ప్రతి యుగంలోనూ జరిగింది. ఈ యుగం – కలియుగంలోనూ జరుగుతూనే ఉంది. ప్రవక్త నూహ్ (అ) వారు 950 సంవత్సరాలు బాధించబడినా, ప్రవక్త ఇబ్రాహీమ్ (స) వారిని అగ్నిగుండంలోకి విసిరేసినా, ప్రవక్త జకరియ్యాను రంపంతో రెండుగా చీరేసినా, ప్రవక్త యహ్యా (అ) గారి శిరస్సుని ఖండించి ఒక అలగా అబల కోసం బహుమతిగా ఇచ్చినా, ప్రవక్త ఈసా (అ) వారిని నానా రకాలుగా పీడించినా, ఒక పూర్తి ఊరును నిప్పుతో నిండిన కంద కానికి ఆహుతి చేసినా, ఒక పూర్తి వర్గపు జనాభా మాంసాన్ని ఇనుప దువ్వెనలతో ఎముకల నుండి వేరు చేసినా, దైవ అంతిమ ప్రవక్త ముహమ్మద్ (స) వారిని శతవిధాల అణచివేసేందుకు, అంతమొందిం చేందుకు ప్రయత్నించినా – కారణం ఒక్కటే – వారు నమ్మింది సత్యం, వారు చెప్పింది సత్యమవ్వడమే. అసత్యం, మిథ్యావాదులు ఎంత పెచ్చ రిల్లి ప్రవర్తించినా అంతిమ విజయం మాత్రం సత్యానికే, సత్యవాదులనే వరించింది. అసత్యప్రియులు అప్రతిష్ఠ పాలయి, అపకీర్తి మూట కట్టు కుని అష్ట కష్టాలు అనుభవించారు. ఘోరమైన శిక్షలకు గురి చేయ బడ్డారు అనడానికి సుదీర్ఘమయిన మానవ చరిత్రే సాక్షి! నిజం – అల్లాహ్ ఇస్లాం ధర్మాన్ని ప్రవక్తల ద్వారా మానవాళికి బోధించింది, దానికి ఇతర జీవన విధానాల మీద ఆధిక్యతను అనుగ్రహించడానికే. **"వారు అల్లాహ్ జ్యోతిని తమ నోటితో (ఊది) అర్పివేయాలని కోరుతు న్నారు. అయితే అల్లాహ్ – అవిశ్వాసులకు ఎంతగా సహించరానిదైనా సరే–తన జ్యోతి సంపూర్ణం చేయకుండా వదలిపెట్టడానికి అంగీకరిం చడు. ఆయనే తన ప్రవక్తకు–మార్గదర్శకత్వాన్ని, సత్యధర్మాన్ని ఇచ్చి పం పాడు. ముష్రికులకు ఎంత సహించరానిదయినా సరే, ఇతర జీవన విధానాలపై దాన్ని ఆధిక్యతను వొసగడానికి".** (తౌబా: 32,33)

"ఇక ఎవరయితే ఇస్లాంను కాదని మరో ధర్మాన్ని అన్వేషిస్తే అతని ఆ ధర్మం ఆమోదించబడదు. అలాంటి వ్యక్తి పరలోకంలో నష్టపోయిన వారిలో చేరిపోతాడు". (ఆల్ ఇమ్రాన్: 85)

పరిశుద్ధ మనసు గల సమాలోచనాపరులంతా ఇస్లాంను లోతుగా పరి శీలించి తృప్తి చెంది తమ గుండెలకు హత్తుకుంటారు అనడానికి 14 వందల సంవత్సరాల సుదీర్ఘ చరిత్రే సాక్షి. వారు, అల్లాహ్ నిర్దేశాల, నియమాల వెనుక గల పరమార్థాన్ని గ్రహించి ఆయన మహోన్నత యుక్తిని తెలుసుకొని ఆయన్ను ప్రేమించనారంభించారు. సర్వకాల సర్వా వస్థలయందు ఆచరణయోగ్యమైన ఏకైక ధర్మం ఇస్లాం ఒక్కటే అన్న యదార్థాన్ని తెలుసుకున్న వారు దాని గొప్పతనాన్ని కొనయాడారు. ఎంతగానయితే మనిషిలో సత్య దృష్టి పరిపక్వత చెందుతుందో అంత గానే అతను ఇస్లాం ధర్మాన్ని అభిమానిస్తాడు, ఆచరిస్తాడు, గౌరవి స్తాడు. ఎందుకంటే, ఇస్లాం మానవ మనుగడకు తోడ్పడే సకల మేళ్ళ, శుభాల, శ్రేయోసాఫల్యాల సమ్మేళనం.

ఇస్లాం తౌహీద్ (దేవుని ఎకత్వం) గురించి, మానవాళికి నొక్కి వక్కాణి స్తుంది. తౌహీద్‌ను అనుసరించిన మనిషి అపూర్వమయిన, అనిర్వచ నీయమయిన ఆత్మశాంతిని పొందుతాడు. తరతరాలుగా మనిషి భారం గా మోస్తున్న మిథ్యా దైవాల దాస్య కాడిని అతని భుజాల మీద నుంచి దించి, అతనిపై గల అనవసర ఆక్షంల సంకెళ్ళను త్రెంచి అతన్ని స్వేచ్ఛా లోకంలో విహరింపజేయగలిగే తౌహీద్ సూత్రాన్ని పునాదిగా పేర్కొంటుంది ఇస్లాం. విశ్వ మొత్తానికి కర్త ఒక్కడేనని, ఆయనే ఈ విశ్వ వ్యవస్థను నిరాఘాటంగా నడుపుతున్నాడని, ఆతన తప్ప మరో ఆరాధ్య దైవం లేడని, ఆయనే ఆది, ఆయనకు ముందు ఏదీ లేదని, ఆయనే అంతం ఆయన తర్వాత ఏది ఉండబోదని, ఆయనే మహోన్నతుడు ఆయనపైన ఏది లేదని, ఆయనే సజీవుడు, నిరంతుడని, భూమ్యాకాశాల మధ్య గల సమస్తం ఆయనదేనని, ఆయన్ను పోలినదేది లేదని, ఆయన సర్వ శక్తిమంతుడని, ఈ విశ్వ వ్యవస్థను నడపడం ఆయన్ను అలసటకు గురి చేయజాలదని, ఆయనకు కునుకుగాని, నిద్దురగాని రాదని,

august 2012.indd 4 8/1/12 1:03 PM

ఆయన జ్ఞానం సమస్త లోకాలకు పర్యవేష్టించి ఉందని, గొచర అగోచరాలన్నీ ఆయనకు తెలుసునని, వెలుగు వెన్నెల – చిమ్మ చీకటి ఆయనకు సమానమేనని, సకల జీవరాసుల జీవనోపాధి ఆయన చేతిలోనే ఉందని, ప్రతి క్షణం ప్రకృతిని, ప్రజల్ని కాపాడేది ఆయనేనని, అట్టి కరుణామయునికి మాత్రమే దాస్యం చేస్తూ, ఆయనకు నచ్చినవాటిని పాటిస్తూ, ఆయనకు నచ్చని వాటికి దూరంగా మసలుకోవాలని ఇస్లాం నొక్కి వక్కాణిస్తోంది.

వాస్తవం ఏమిటంటే సర్వలోక సృష్టికర్త, పాలకుడు, పరిపోషకుడు అయిన అల్లాహ్ మానవాళి మార్గదర్శకత్వం నిమిత్తం ప్రవక్తలను, గ్రంథాలను అవతరింపజేయడమే కాక, సృష్టిలోనూ, మానవాకృతి నిర్మాణంలోను అనేక నిదర్శనాలను పెట్టాడు. యోచనాపరులు వాటిని గురించి ఆలోచించాలని, పరిశీలించాలని, పరిశోధించాలని, ఇహ పరాల ప్రగతి బాటలు వేసుకోవాలని పలుమార్లు పిలుపునిచ్చాడు కూడా. ఈ అన్వేషణ ద్వారా యుక్తిపరులు ఆయన్ను తెలుసుకొని, ఆయన ఆజ్ఞలను గైగొని, ఆయన హక్కులను నెరవేర్చడం సులభమవుతుంది.**"భూమ్యాకాశాల సృష్టిలో, రేయింబవళ్ళ (నిరంతర)మార్పిడిలో, ప్రజలకు లాభం చేకూర్చే వస్తువులను మోసుకుంటూ సముద్రాలలో నడిచే ఓడలలో, ఆకాశం నుంచి అల్లాహ్ వర్షపు నీటి కురిపించి మృత భూమిని బ్రతికించడంలో, ఇంకా అందులో అన్ని రకాల ప్రాణులను వ్యాపింపజేయడంలో, వీచే గాలుల దిశను మార్చడంలో, భూమ్యాకాశాల మధ్య (అల్లాహ్) నియమ నిబంధనలకు కట్టుబడి మసలుకుంటున్న మేఘాలలో బుద్ధిమంతులకు (అల్లాహ్ శక్తిసామర్థ్యాలకు సంబంధించిన) ఎన్నో సూచనలున్నాయి".** (బఖరా: 164)

మనం అప్పుడప్పుడు ఆలోచిస్తుంటాము. 'ఏ సృష్టికర్త లేకుండా మనందరి సృజన ఎలా సాధ్యం?' అని. మనిషి మనో మస్తిష్కాలను తరాల తరబడి కలచి వేస్తున్న ఈ ఆలోచన గురించి ఖుర్ఆన్ ఇలా అంటుంది: **"ఏమిటి? వీరు (పుట్టించేవాడు) ఎవరూ లేకుండానే వారంతట వారే పుట్టుకొచ్చారా? లేక వారికి వారే సృష్టిలకర్తలా?"** (అత్తూర్: 35) **"ఏమిటి? భూమ్యాకాశాలకు వారే సృష్టికర్తలా?"**

"వాస్తవంగా ఆయనే ఆకాశాలను ఎలాంటి స్తంభాలు లేకుండానే సృష్టించాడు. మీరు దాన్ని చూస్తూనే ఉన్నారు. ఇంకా ఆయన భూమిలో పర్వతాలను నెలకొల్పాడు. అది (భూమి) మీతోపాటు ఒదిగిపోకుండా ఉండేందుకు. ఇంకా అన్నిరకాల జంతువులను భూమిలో వ్యాపింపజేశాడు.....ఇదే అల్లాహ్ సృష్టి. ఇప్పుడు ఆయన తప్ప వేరితరులు ఏం సృష్టించారో మీరు నాకు చూపించండి".

(లుఖ్మాన్: 10, 11)

"ఏమిటీ, ఏ వస్తువునూ సృష్టించలేని వారినీ, వారే స్వయంగా ఒకరి చేత సృష్టించబడిన వారిని వీళ్లు (అల్లాహ్‌కు) భాగస్వాములుగా నిలబెడుతున్నారా? వారు (మిథ్యాదైవాలు) వీళ్ళకు ఏ సహాయమూ చేయలేరు. కనీసం తమకు తాము కూడా సహాయం చేసుకోలేరు. వాస్తవంగా మీరు అల్లాహ్‌ను వదలి ఎవరెవరిని మొరపెట్టుకుంటున్నారో వారంతా మీలాంటి దాసులే. మీరు మొర పెట్టుకుంటూనే ఉండండి. (ఈ బహుదైవోపాసనలో) మీరు గనక సత్యవంతులయితే వారు మీ మొరలను ఆలకించి వాటికి సమాధానం ఇవ్వాలి.ఏమిటి, వారు(విగ్రహ ప్రతిమలు) నడవగలగటానికి వారికేమయినా కాళ్లున్నాయా? వారు దేనినయినా పట్టుకోవడానికి వారికి చేతులున్నాయా? చూడగలగటానికి వారికి కళ్లున్నాయా? వినగలగటానికి వారికి చెవులున్నాయా? (ఓప్రవక్తా!) వారికి చెప్పు:**"మీరు మీ భాగస్వాములందర్నీ పిలుచుకోండి. మరి మీరంతా కలిసి నాకు కీడు కలిగించే వ్యూహాన్ని రచించండి. నాకు కొద్ది పాటి గడువు కూడా ఇవ్వకండి".** (ఆరాఫ్: 191-195)

ఇది యదార్థం అయినప్పుడు, మన ఆరాధనలు, ఉపసనారీతులు, భక్తి ప్రపత్తులు, మొక్కుబడులు, మొరపెట్టుకోవడాలు కూడా ఆయన ఒక్కడికే అంకితం చేయాలి. (ఓ ముహమ్మద్!) వారికిలా చెప్పు: **"ఆయన అల్లాహ్ ఒక్కడే. అల్లాహ్ నిరపేక్షాపరుడు. (ఏ అక్కరా లేని వాడు). ఆయన (ఎవరినీ) కనలేదు. ఆయన కూడా (ఎవరికీ) పుట్టినవాడు కాడు. ఆయనకు సరిసమానుడు ఎవడూ లేడు".** (ఇఖ్లాస్: 1-4)

ఆకాశాన్ని, దానిలోని వైభవోపేతమయిన సామ్రాజ్యాన్ని చూసినప్పుడల్లా ఆలోచనపరుని నోట ఈ స్తుతి ఆలాపనలు వెలువడతాయి: **"ఆకాశంలో బురుజులు నిర్మించి, అందులో ప్రజ్వలమయిన దీపాన్ని, కాంతిమంతమయిన చంద్రుణ్ణి ఆవిష్కరించినవాడు శుభకరుడు. ఆయనే రేయింబవళ్లను ఒకదాని వెనుక ఒకటి వచ్చేలా చేశాడు. ఇదంతా గుణపాఠం నేర్చుకునే వాని కోసం, లేదా కృతజ్ఞతా పూర్వకంగా మసలుకోదలచిన వాని కోసం చేయబడింది".** (ఫుర్ఖాన్: 61,62)

"సూర్యున్ని ప్రకాశమానంగాను, చంద్రున్ని కాంతిమంతంగానూ చేసినవాడు ఆయనే. మీరు సంవత్సరాల సంఖ్యను, లెక్కలను తెలుసుకోవడానికి చంద్రుని దశలను కూడా ఆయనే నిర్ధారించాడు. అల్లాహ్ వీటిని సత్యబద్ధంగా తప్ప (నిరర్థకంగా) పుట్టించలేదు. తెలుసుకోగల వారి కోసం ఆయన ఈ సూచనలను విడమరచి చెబుతున్నాడు".

(యూనుస్: 5)

"నిస్సందేహంగా విత్తనాన్ని, టెంకను చీల్చేవాడు ఆయనే. ఆయన జీవమున్న దానిని జీవం లేని దానిలోంచి తీస్తాడు. జీవం లేని దానిని జీవమున్న దానిలోంచి తీసేవాడూ ఆయనే. ఆయనే అల్లాహ్. మరలాంటప్పుడు మీరు (సత్యం నుండి) ఎటు మరలిపోతున్నారు".

(అన్‌ఆమ్: 95)

"చీకట్లలోనూ, భూమిలోనూ, సముద్రంలోనూ మీరు మార్గం తెలుసుకునేందుకుగాను ఆయనే మీ కోసం నక్షత్రాలను సృష్టించాడు. మేము జ్ఞానం కలవారి కోసం మా సూచనలను బాగా విడమరచి చెప్పాము".

(యూనుస్: 5)

"ఏమిటి నింగినేలకు సంబంధించిన సామ్రాజ్య వైభవాన్ని, అల్లాహ్ సృష్టించిన ఇతర వస్తువులను వారు గమనించలేదా? వారి కాలం దగ్గర పడి ఉండవచ్చునన్న సంగతిని గురించి కూడా వారు ఆలోచించలేదా? మరి ఖుర్ఆన్ తర్వాత వారు విశ్వసించే మరో వస్తువు ఏముంటుంది?" (ఆరాఫ్: 185)

"ఆయన ఒకదానిపై ఒకటి సప్తాకాశాలను నిర్మించాడు. (ఓ చూచేవాడా!) నీవు కరుణామయుని సృష్టి ప్రక్రియలో ఎలాంటి అస్తవ్యస్తతను కానలేవు. కావాలంటే, మరో సారి దృష్టి సారించి చూడు. నీకేమయినా లోపం (బీటలు వారినట్లుగా) కనిపిస్తోందా? మళ్ళి మళ్ళీ దృష్టిని సారించు. నీ దృష్టి అలసిసొలసి, విఫలమయి నీ వైపు తిరిగి వస్తుంది". (ముల్క్: 3,4)

జ్ఞానవంతులయిన వారు అల్లాహ్ నిర్మాణానికి నిదర్శనమయిన భూమిని చూస్తారు. అప్పుడు వారికి కొన్ని విషయాలు బోధపడతాయి. అల్లాహ్ ఘనతాగౌరవంతో వారి హృదయాలు ఉప్పొంగుతాయి.

"ఆయనే భూమిని విశాలంగా పరచి అందులో పర్వతాలను, నదీనదాలను సృష్టించాడు. ఇంకా అందులో అన్ని రకాల పండ్లను రెండేసి జతలుగా సృష్టించాడు.....భూమిలో అనేక (రకాల) నేలలు (ఒక దాని కొకటి) ఆనుకొని ఉన్నాయి. అందులో ద్రాక్ష తోటలూ ఉన్నాయి. పంట పొలాలూ ఉన్నాయి. కర్జూరపు చెట్లూ ఉన్నాయి. వాటిలో కొన్ని శాఖలుగా చీలి ఉండగా, మరికొన్ని వేరే రకంగా ఉన్నాయి. వాట న్నింటికీ ఒకే నీరు సరఫరా అవుతోంది. అయినప్పటికీ ఆ పండ్లలో ఒకదానికి మరోదానిపై శ్రేష్ఠతను ప్రసాదిస్తున్నాము. నిశ్చయంగా ఇందులో విజ్ఞులకు ఎన్నో సూచనలున్నాయి". (అర్రాద్: 3,4)

(సశేషం)

august 2012.indd 5 8/1/12 1:03 PM

(గత సంచిక తరువాయి భాగం)



స్వర్గధామం

స్వర్గధామం - అది సుఖసంతోషాలకు, భోగభాగ్యలకు, అపార వరానుగ్రహాలకు శాశ్వత స్థావరం. శ్రమ, అలసట, బాధ, దుఃఖం, ఆందోళనలు మచ్చుకయినా ఉండని శాంతి నిలయం. అసూయ, అసంతృప్తి, విరోధం, విద్వేషాలకు ఏమాత్రం తావు లేని ఏక హృదయ కోశం. కోరిన వరం తక్షణం లభించే ఆనంద నిలయం. అనుక్షణం ఆనంద డోలికల్లో ఉర్రూతలూగించే నిత్య హరిత వనం. ఆత్మ, అంతరంగం, దేహం, చైతన్యాలలోని అణువణువును పులకింపజేస్తూ దైవదర్శనా భాగ్యం కలిగించే ముక్తిప్రదాయని.

మానవుణ్ణి కర్తవ్యోన్ముఖుడిగా మార్చే ఖుర్‌ఆన్‌లో ఇలా సెలవియ్యబడింది: **"వారు చేసుకున్న సత్కర్మలకు ప్రతిఫలంగా వారి కళ్లను చల్లబర్చే అపూర్వ సామగ్రి వారి కోసం దాచబడి ఉంది. దాన్ని గురించి ఏ మనిషికీ తెలియదు. (అది ఊహాతీతమయినా అద్భుత మహా భాగ్యం)".**

(దివ్యఖుర్‌ఆన్: 32: 17)

ఇహలోకంలోని యావత్తు సంపదతో పోల్చితే స్వర్గంలో ఏ ఒక్క వస్తువుకు కూడా మనం విలువ కట్టలేము. **'స్వర్గంలో ఒక కమ్మీ (చర్నంక్రోలు) ఆక్రమించుకునేంతటి (చాలా కొద్దిపాటి) స్థలం యావత్తు ప్రపంచం, ప్రపంచంలోని సమస్త వస్తువులకంటే ఎంతో శ్రేష్ఠమయినది'** (ముస్లిం) అన్నారు మహనీయ ముహమ్మద్ (స).

యుగాలు మారిన, జగాలు మారినా, సూర్యా చంద్రాలున్నంత వరకూ మానవుని మాధవుని తో కలిపే, మానవాళి ఆచరించి తరించాల్సిన మహోపదేశం అయిన హదీసె ఖుద్సీలో అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు: **"నేను సజ్జనులయిన నా దాసుల కోసం స్వర్గంలో ఎలాంటి అపురూప వస్తు సంపదను తయారు చేసి పెట్టానంటే, వాటిని ఇంత వరకు ఎవరి కళ్ళు కనలేదు. ఎవరి చెవులూ వినకలేదు. చివరి మానవుని మనస్సు సయితం వాటిని గురించి ఊహించలేదు".** (ముత్తఫఖున్ అలైహి)

"స్వర్గంలో విశ్వాసి కొరకు ఒక ముత్యగుడారు (ఖైమా) ఉంటుంది. ఆ కుటీరం మొత్తం ఒకే ఒక్క ముత్యంతో తయారు చేయబడి ఉంటుంది. అది అరవై మైళ్ళ పొడుగు ఉంటుంది".

(ముత్తఫఖున్ అలైహి)

సజ్జనుడయిన ఆ దైవ దాసుడు ఇప్పుడు రెండో కాలు కూడా మోపాడు. ఏమిటి? స్వర్గ నేల తెల్లగా ఉందే అని ఖంగు తిన్నాడు. చూపులు పైకెళ్ళాయి సూర్యుడు కన్పించలేదేమిటా అని ఉలిక్కిపడ్డాడు. ప్రజలని నేనెలా చూడగలను? నా స్నేహితులని, ఆప్తులని ఎలా గుర్తు పట్టగలను? ఆశ్చర్యం! ఏమిటి? అక్కడ వెలుగు ఉండదా? తప్పకుండా ఉంటుంది. కాని సూర్య రహిత ఆ వెలుగు ఎక్కడిది? ఆ దివ్యకిరణాలు ఎటువైపు నుండి వస్తున్నాయి!! ఆఁ... అల్లాహ్ అర్ష్ యొక్క వెలుగుతో స్వర్గమంతా కాంతులీనుతూ ఉంటుంది. అంటే స్వర్గ వాసులపై అల్లాహ్ అర్ష్ యొక్క కాంతి ఉంటుంది. సుబ్హానల్లాహ్! సోదరా! సోదరీ! ఆలోచించు – **'అల్లాహ్ అర్ష్ యొక్క వెలుగు'**! అందులో తీవ్ర ఎండగానీ, తీవ్ర చలిగాని ఉండదు. స్వర్గ వాసులకు ఎండ వేడి బాధించదు. చలి తీవ్రతా వేధించదు.

స్వర్గపు నేల అద్దంలా ఎంతో తెల్లగా నిగనిగ లాడుతూ ఉంటుంది. దాసుని దృష్టి అతని పాదాల క్రింది భూమిపై పడుతుంది. క్రింద గులకరాళ్ళున్నాయి...కాని అవి ఒట్టి రాళ్ళు కావు...వజ్రాలు, మణిమాణిక్యాలతో స్వర్గనేల చక్కగా అలంకరించబడి ఉంది. అదీ ఎక్కడా.. స్వర్గవాసి పాదాల క్రింద...దాసుడు వాటిని త్రొక్కుతూ ముందుకు సాగిపోతున్నాడు.

ప్రపంచంలో పసిడి కలలు కన్న ఓ మానవుడా! రా! చూడు, ఈ రోజు నీవు ఎంతో విలువైనవని తలిచిన ఈ ముత్యాలు, ఈ పగడాలు, ఈ మణిమాణిక్యాలు–ఒకటా రెండా.. లక్షలకొలది వజ్రవైఢూర్యాలు. దైవ దాసుడు వాటిని తన పాదాలతో త్రొక్కుకుంటూ వెళ్ళిపోతున్నాడు...చూడు, సర్వాధికారి అయిన అల్లాహ్ తన దాసుణ్ణి ఎలా సత్కరిస్తున్నాడో! ఎన్ని అనుగ్రహాలతో సన్మానిస్తున్నాడో!!

దాసుడు స్వర్గంలో ప్రవేశించాడు. స్థలం కొత్త...నడిచే మార్గం...స్వర్గం కొత్త. మరి దాసుడు తన ప్రాసాదాన్ని తెలుసుకుంటాడా? ఎటువైపు ఉందో పసిగట్టగలడా? తప్పకుండా ...ఎలాగయితే ఇహలోకంలో తన ఇంటిని గుర్తు పట్టేవాడో అలాగే గుర్తు పడతాడు. తన నివాసం వైపు పరుగిడుతాడు. సోదరా! ఏం ఆలోచిస్తున్నావు? ఆ దాసుని ప్రాసాదం దేనితో నిర్మించబడి ఉంటుందనుకుంటున్నావు? మట్టి ఇటుకల నిలయమా! అద్దాల మేడనా!!... అవును కట్టడం ఇటుకలతోనే కట్టబడి ఉంటుంది, కానీ, ఒక ఇటుక వెండితో, ఒక ఇటుక పసిడితో, ఘాటయిన సువాసనగల కస్తూరి గచ్చుతో, మణిమాణిక్యాల కంకరతో, కుంకుమ పువ్వు వాసన గల ఒక విధమయి నటువంటి మట్టితో నిర్మించబడి ఉంటుంది. ఈ ముత్యాలు, పగడాలు ప్రపంచంలో ఉన్నట్లుగా ఉండవు. వాస్తవం ఏమిటంటే, స్వర్గపు ఏ వస్తువూ ఇక్కడి వస్తువుల్ని పోలి ఉండదు. **"భయభక్తులు గల వారికి వాగ్దానం చేయబడిన స్వర్గం యొక్క వైభవం ఇలా ఉంటుంది"** (ఖుర్‌ఆన్–47:15) మరి.

దాసుడు మార్గాన సాగి పోతున్నాడు. అతని ముఖకవళికల్లో ఆశ్చర్యం కొట్టుకొచ్చినట్టు కనబడుతోంది. ఏం చూశాడో ఏమిటో! అవును, **'అక్కడ అణుమాత్రం కూడా కలుషితంకాని స్వచ్ఛమయిన నీరు గల సెలయేరులు ఉంటాయి'.** ఆ కాలువలు ప్రపంచ కాలువల్ని పోలి ఉంటాయనుకుంటున్నావా? ముమ్మాటికీ కాదు; ఆ సెలయేరుల్లోని నీరు ఎప్పటికీ చెడిపోదు. వాటికిరు వైపులా ముత్యాలు అమర్చబడి ఉంటాయి. ఇంకా ఏముంటుంది? **"ఏ మాత్రం రుచి కోల్పోని స్వచ్ఛమయిన పాల నదులుంటాయి".** ఎంత త్రాగాలనుకుంటావో త్రాగు. జలకాలాడాలని ఉందా. సరే కానివ్వు.

august 2012.indd 6 8/1/12 1:03 PM

ఇంకా, **"పానప్రియులకు అమిత రుచికరంగా ఉండే వారుణీ వాహినీలు ఉంటాయి".** మధురాతి మధురమయిన మద్యం కాలువలు ప్రవహిస్తూ ఉంటాయి.

ఓ మానవుడా! ఇహలోకంలో అల్లాహ్ నిషేధించిన మద్యానికి బానిసయి స్వర్గపు మద్యాన్ని చేజార్చుకున్నవాడా! చూడు, స్వర్గంలో మద్యం కాలువలు ప్రవహిస్తున్నాయి. ఇది కరుణామయుని వారుణి. ఇది చేదుగా ఉండదు, సేవించే వారు మతిస్తిమితం కోల్పోవడం జరగదు. అది చాలా రుచికరంగా ఉంటుంది. అక్కడ ముఖబంధిత మధుకలశం కూడా ఆ దాసుని ముందు సమర్పించబడుతుంది. **"వారక్కడ కుర్చీలపై ఎదురెదురుగా కూర్చుంటారు. వారుణీ వాహిని నుండి నింపిన మధుపాత్రలు వారి ముందు ఉంచబడతాయి. అది కాంతిమంతమైన (విశేష) మధువు. సేవించే వారికి ఎంతో మధురంగా ఉంటుంది. దాని వల్ల వారి దేహారోగ్యానికి ఎలాంటి నష్టం వాటిల్లదు. వారి బుద్ధివివేచనలు కూడా మందగించవు".** (ఖుర్‌ఆన్-37: 43-47)

ఇంకాస్త ముందుకు వెళ్ళి చూద్దాం ఏముందో? అదుగో అటు చూడు! **"ఎంతో నిర్మలమయిన తేనె ఝరులు (నిరంతరం) ప్రవహిస్తూ ఉన్నాయి".** సోదరా! తేనె తెట్లు కాదు, అక్షరాల తేనె నదులు! అల్లాహు అక్బర్!!

"అసలు ఇలాంటి అనుగ్రహాల కోసమే కర్మశీలురు కృషి చెయ్యాలి, పోటీ పడాలి".

దాసుడు తన ప్రాసాదాన్ని సమీపించాడు. కోట ప్రక్కనే ఉన్న ఓ గుడారును చూశాడు. అది కూడా ముత్యాలతో అలంకరించబడి ఉంది. దాని పొడుగు అక్షరాల అరవై మైళ్ళు. అందులో ప్రవేశించాడు. లోపల హూర్లు అనబడే స్వర్గపు సుకన్యలున్నారు. వారు ఎలా ఉంటారు? సిగ్గులొలికే చూపులు గల సుకన్యలు, వారి చెంపల కెంపులు ముత్యాల మాదిరిగా ఎంతో అందంగా ఉంటాయి. అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు: **"మేము వీరిని ప్రత్యేకంగా సరికొత్త పంథాలో సృష్టించాము. వారిని కన్యలుగా చేశాము. వారు తమ భర్తలని అమితంగా ప్రేమిస్తారు. వయస్సులో సమంగా ఉంటారు."** (అల్ వాఖిఅహ్: 35)

దైవ ప్రవక్త (స) ఇలా సెలవిచ్చారు: **"స్వర్గంలో ప్రవేశించే మొట్టమొదటి సమూహంలోని ప్రజల ముఖాలు పున్నమి చంద్రుని వలె ప్రకాశిస్తూ ఉంటాయి. వారి తర్వాత స్వర్గంలో ప్రవేశించే వారి ముఖాలు ఆకాశంలోని అత్యంత ప్రకాశవంతమయిన నక్షత్రం వలే మెరిసిపోతూ ఉంటాయి. స్వర్గ వాసులు మల మూత్ర విసర్జన చేయరు. వారు ఉమ్మరు, ముక్కు కూడా చీదరు. వారి దువ్వెనలు బంగారంతో చేసినవై ఉంటాయి. వారి చెమట కస్తూరి వలే సువాసనలు వెదజల్లుతూ ఉంటుంది. వారి ఉంగరాల్లో సుగంధభరిత మయిన సామ్రాణి జ్వలిస్తూ ఉంటుంది. వారి భార్యలు విశాలమయిన కన్నులు గల స్వర్గ కన్యలై ఉంటారు...".** (ముత్తఫఖున్ అలైహి)

"వారు ఎంత అందంగా ఉంటారంటే, విపరీతమయిన అందం మూలంగా వారి పిక్కల మాంసంలో నుంచి లోపలి గుజ్జు కూడా కనబడుతూ ఉంటుంది". (బుఖారీ)

స్వర్గవాసులు వస్త్రాలు ధరిస్తారు. అవెక్కడి నుండి వస్తాయి, ఎలా ఉంటాయనుకున్నావు? అబ్దుల్లాహ్ ఇబ్నె అబ్బాస్ గారి మాటల్లో - **"స్వర్గంలో ఓ ప్రత్యేకమయిన వృక్షం ఉంటుంది. దానికి దానిమ్మకొమ్మల్లాంటి పండ్లు కాస్తాయి. స్వర్గవాసి ఏదయినా దుస్తులు ధరించ దలచుకుంటే, ఆ చెట్టు రెమ్మ అతని దగ్గర వస్తుంది. తరువాత దానికి కాసిన పండ్లలో ఒక పండు విచ్చుకుంటుంది. అందులో డెబ్భయి రకాల దుస్తులు ఉంటాయి. స్వర్గవాసి వాటిని తీసుకోగానే ఆ రెమ్మ యథాతథంగా మారి తిరిగి తన స్థానంలోకి వెళ్ళి పోతుంది".**

(తర్గీబ్ -ఇబ్నె అబిద్దున్యా)

"స్వర్గపు దుస్తులు మాసి పోవడంగాని, చీకి పోవడంగాని జరగదు. స్వర్గవాసుల యౌవనం కూడా ఏ మాత్రం తగ్గదు".

(అహ్మద్, తిర్మిజీ)

స్వర్గ వాసులు పట్టు వస్త్రాలు ధరిస్తారు. పట్టు వస్త్రాలపై కూర్చుంటారు. పట్టు పడకలపై నిద్రిస్తారు. పట్టు కుర్చీలపై కొలువుదీరుతారు. దశ దిశల నుండి పట్టు జడి వానలా కురుస్తూ ఉంటుంది. ఖుర్‌ఆన్‌లో ఇలా ఉంది: **"స్వర్గవాసులు బంగారు జలతారు అంచులుండే పట్టు పరుపులపై మెత్తటి దిండ్లకు ఆనుకొని కూర్చుంటారు".** (ఖుర్‌ఆన్-55:76)

"ఆ స్వర్గంలో సెలయేర్లు ఉంటాయి. ఎత్తయిన ఆసనాలుంటాయి. (త్రాగటానికి) మధుపాత్రలు కూడా పెట్టబడి ఉంటాయి. ఇంకా వరుసలు వరుసలుగా దిండ్లు పేర్చబడి ఉంటాయి. పట్టు తివాచీలు పరచబడి ఉంటాయి". (ఖుర్‌ఆన్-88:12-16)

"వారు రత్నఖచిత ఆసనాల మీద మెత్తటి దిండ్లకానుకొని పరస్పరం ఎదురెదురుగా కూర్చుంటారు". (56: 15,16)

"వారి సమావేశాలలో నిత్య బాలకులు వారుణీ వాహిని నుండి స్వచ్ఛమయిన మధువుతో నిండిన గిన్నెలు, గ్లాసులు, కూజాలు తీసుకుని అటూ ఇటూ తిరుగుతూ ఉంటారు"

(ఖుర్‌ఆన్-56: 17, 18)

మరి వారు ఎలా ఉంటారు? **"వారి సేవ కోసం నిత్య బాలలు అటుఇటూ పరుగిడుతూ ఉంటారు. నీవా పిల్లల్ని చూస్తే చెదరిన ఆణిముత్యాల్లా కన్పిస్తారు.**

"నీవక్కడ ఎటు చీసినా రంగ రంగ భోగ భాగ్యాలు, మహోన్నత సామ్రాజ్య వైభవాలు కన్పిస్తాయి".(ఖుర్‌ఆన్-76: 19,20)

దైవ ప్రవక్త (స) ఇలా సెలవిచ్చారు: **"నక్షత్రాలపై పూర్ణ చంద్రునికి ఎంత ఔన్నత్యం ఉంటుందో, ఈ బాల సేవకులపై వారి చేత సేవ చేయించుకునే వారికి అంత ఔన్నత్యం ఉంటుంది".** (తఫ్సీర్ మజ్హరీ)

స్వర్గవాసులు దళసరి పట్టు వస్త్రపు అంచులు గల తివాచీలపై దిండ్లకు ఆను కొని కూర్చొని ఉంటారు. వారు ఏదయినా పండు తీసుకోదల చినప్పుడు స్వయంగా ఆ పండ్ల రెమ్మ పరమ విధేయురాలిగా వారి దగ్గరికి వచ్చేస్తుంది. స్వర్గవాసులు నిలబడి ఉంటే ఆ రెమ్మ పైకి లేచి అతని దగ్గరకు వస్తుంది. అతను కూర్చొని ఉంటే లేదా పడుకొని ఉంటే అది అతని దగ్గరకు వంగి వస్తుంది.

(తఫ్సీర్ ఇబ్ను కసీర్).

ప్రపంచంలో మనిషి ఆశించేదేమిటి? బాగా సంపాదించాలని. తన ధన కన నిధులు పెరగాలనీ, తనను ప్రేమించే మంచి భార్య ఉండాలనీ, సదా తన సేవలో తరించే మంచి సంతానం ఉండాలనీ, ఉండటానికి ఓ పెద్ద బంగలా కావాలనీ, ఆ బంగలాలో స్విమ్మింగ్‌పూల్ కూడా ఉండాలనీ, చుట్టూ సువాసనలు వెదజల్లే అందమైన పూలవనం ఉండాలనీ, ఆ వనంలో రంగురంగుల కుర్చీలు అమర్చబడి ఉండాలనీ, ఆకుర్చీలపై తను కొలువుదీరి ఉంటే- సేవకులు కావాల్సిన ప్రతి వస్తువునీ తన వద్దకు చెర్చాలనీ, తనకు ఎలాంటి బాధగానీ, దుఃఖంగానీ కలగరాదనీ, ఏ విధమయినటువంటి నష్టవాటిల్లరాదనీ, తను ఏ చీకూచింతా లేకుండా ప్రశాంతంగా జీవించాలనేగా మనిషి కోరుకునేది!?

"ఓ మానవుడా! పరమదాత అయిన నీ ప్రభువు గురించి ఏవిషయం నిన్ను మోసంలో పడవేసింది? యదార్థానికి ఆయనే నిన్ను పుట్టించాడు. నిన్ను చక్కగా చీర్చిదిద్దాడు. ఆపైన తగురీతిలో నిన్ను పొందికగా అమర్చాడు. తాను కోరిన ఆకారంలో నిన్ను కూర్చాడు". (ఇన్ఫితార్: 6-8)

"ఏమిటి, నిన్ను మట్టితో చేసి, ఆ తర్వాత వీర్యపు బిందువుతో సృష్టించి, ఆపైన నిన్ను నిండు మనిషిగా తీర్చిదిద్దిన ఆయననే (అల్లాహ్‌నే) తిరస్కరిస్తున్నావా?"

(కహఫ్:37)

(సశేషం)

august 2012.indd 7 8/1/12 1:04 PM

షేఖ్ అబ్దుల్ హఖ్.
ఎం,ఏ,బిఎడ్

పాప కార్యాల పట్ల అప్రమత్తత అవసరం



మనిషి అంటేనే మంచి చెడ్డల సమ్మిశ్రమం. ఏ వ్యక్తీ పూర్తిగా చెడ్డ వాడో, పూర్తిగా మంచివాడో కాలేడు. ప్రతి ఒక్కరిలోనూ కొన్ని దోషాలు కన్పిస్తాయి, కొన్ని సుగుణాలూ కన్పిస్తాయి. మనం జాగరూకులమై ఉండి, దోషాలనుంచి రక్షించుకుంటూనే, సుగుణాల నుంచి లాభం పొందాలి. మాటలు చెప్పటం చాలా సులువు. ఇతరులకు ఉపదేశించ టంలో చాలా మంది నేర్పరులు. ఏ విషయంలో మన మనస్సు అంగీక రిస్తుందో దాన్ని కార్య రూపంలోనికి తీసుకురావడం నిజంగా కోర దగింది.

మంచివానికి చెడ్డవానికి తేడా:

ఒక విశ్వాసి ఇంతవరకు ఏ పాప కార్యం చేయలేదు. అతడు పాప కార్యాన్ని ఒక కొండగా భావి స్తాడు, అది తన మీద పడబోతుందా అన్నంతగా స్పందిస్తాడు. పాప కార్యం చేసేందుకు భయపడతాడు. అలాగే ఒక చెడ్డవాడు పాపకార్యం చేయడం ఎంత తేలికగా భావిస్తా డంటే – ముక్కు మీద కూర్చున్న ఈగను చేతితో ఎంత తెలికగా తోల్తాడో అంత తేలికగా భావిస్తాడు. అంటే అతడు చెడుపని చేసిన తర్వాత తాను ఆ విధంగా చేసినందుకు ఏ మాత్రం బాధ పడడు. సిగ్గు పడడు. దాన్ని అతి తేలికగా చూస్తాడు. అదే ఒక విశ్వాసి గాని, దైవభక్తుడు గాని ఏదైనా పాపకార్యం చేసి నప్పుడు మనస్సులో పరిపరి విధాలుగా మధనపడి కొండయే మీద పడిందా అన్న విధంగా బాధపడతాడు. ఇదే ఒక మంచి వానికీ, చెడ్డ వానికీ గల తేడా.

పుణ్యకార్యాల అవకాశం పోయినప్పుడు విశ్వాసి పరిస్థితి:

పాపకార్యాలు చేయకుండా ఉండడమంటే పాపకార్యాలను వదలిపెట్టడం. ఒక విశ్వాసికి పుణ్యకార్యం చేసే అవకాశం వచ్చింది. దురదృష్టవశాత్తూ అది తప్పి పోయింది. అప్పుడు కూడా ఒక దైవవిశ్వాసి తాను మంచి పని చేసే అవకాశం కోల్పోయాను కదా! అని బాధ పడతాడు. నేనెంతటి దురదృష్టవంతుణ్ణి. నేను మంచిపని చేసే అవకాశాన్ని పోగొట్టు కున్నాను' అని భావించే వ్యక్తి పాపకార్యాలు చేయగలడా?

మనం సాధారణంగా పొరపాట్లు చేస్తూ ఉంటాం. చీకట్లలో మనం చేసే తప్పులు కన్పడవు ఒక్కోసారి. ముహమ్మద్ యాఖూబ్ సాహెబ్ నానోత్వీ(రహ్మ) గొప్ప ఆధ్యాత్మిక వేత్తలు. ఆయన ఒకసారి పొరపాటున ఒకరి ఆతిథ్యానికి వెళ్ళారు. అక్కడ భోంచేశారు. ఆ తర్వాత తెలిసింది– ఆ వ్యక్తి అడ్డదారుల్లో సంపాదిస్తాడని. ఆ నిషిద్ధ భోజనం చేసినందుకు దాదాపు రెండు నెలల వరకూ మనసులో తీవ్రం గా మధన పడ్డారు పాపపు సొమ్ము ఆరగించినందుకు.

మనం పాపాల గురించి మనస్సులో పెద్దగా పట్టించుకోము. ఉదా హరణకు – ఒక భయంకర దుర్వాసనగల ఇల్లు ఉంది. దాని నుండి భరించలేని దుర్వాసన వస్తూ ఉంది. ఆ ఇంట్లో కొన్ని అవసరమైన వస్తువులున్నాయి. వాటి కోసం పోవాలంటే ఆ వాసన భరించలేము. అయితే ఒక వ్యక్తి దుర్వాసన గల ఆ ఇంట్లోనే కాపురం ఉంటున్నాడు. అలాంటప్పుడు అతనికి దుర్వాసన ఉందనే భావన అతనికి రాదు. అసలు దుర్వాసనకే అలవాటు పడ్డాడు. కాబట్టి అతని దృష్టిలో సువా సనకు దుర్వాసనకు తేడాయే తెలియదు. కాబట్టి అతడు ఏ చీకూ చింతా లేకుండా కాలం గడుపుతుంటాడు. సువాసన కు అలవాటు పడ్డ వారు దుర్వాసనకు తట్టుకోలేరు. అలాగే దైవభక్తులు పాపకార్యా లకు దూరంగా ఉంటారు. మనస్సును అద్దం వలె కల్మషం లేకుండా ఉంచుకుంటారు.


ఫిత్రా దానం

1) **'ఈదుల్ ఫిత్ర్'** పండుగ నమాజుకు ముందుగా ఇచ్చే దానం.
2) ఫిత్రా అనే పదం **'ఇఫ్తార్'** నుండి వచ్చింది. అంటే, ఉపవాసాన్ని విరమించడం లేదా పరిసమాప్తం చేయడం అని అర్థం.
3) రమజాను ఉపవాసాలు పూర్తి చేసిన సందర్భంగా ఇవ్వలసిన తప్పనిసరి దానం.
4) ఫిత్రా ఇవ్వడం ప్రతి ముస్లింకు తప్పనిసరి (వాజిబ్).
5) ఉపవాస సమయంలో ఏమరుపాటున జరిగిన పొరపాట్ల వలన కలిగిన లోటును ఫిత్రా దానం భర్తీ చేస్తుంది.
6) స్తోమత లేని నిరుపేదలు పండుగ సంబరాల్లో పాలు పంచుకు నేందుకు ఈ దానం ఉపకరిస్తుంది.
7) ఫిత్రా దానానికి ఆర్థిక స్తోమతకు సంబంధం లేదు.
8) బీదవారయినా, ధనికులయినా ఫిత్రా దానం తప్పనిసరిగా ఇవ్వాలి.
9) జకాత్ చెల్లించిన వారు కూడా ఫిత్రా చెల్లించాలి.
10) కుటుంబ సంబ్యులందరూ చిన్నాపెద్ద తేడా లేకుండా ఫిత్రా చెల్లించాలి.
11) ఫిత్రా చెల్లించడం అందరి బాధ్యత, అంతేగాని తామేదో పేదలకు సహాయం చేస్తున్నామని భావించరాదు.
12) అనేక ఫిత్రాలు ఒక వ్యక్తి ఇవ్వవచ్చు.
13) సమీప బంధువుల్లో మిక్కిలి బీదవారికి ముందు ప్రాధాన్యం ఇవ్వాలి.
14) నిరాధారులు, వికలాంగులు, వితంతువులు మొదలయిన వారు ఫిత్రా దానాన్ని స్వీకరించుటకు అర్హులు.
15) ఫిత్రా దానం ఈద్ నమాజుకు ముందే పేదలకు ఇవ్వాలి. అందు వలన పండుగ సంబరాల్లో వారు కూడా పాలు పంచుకునేందుకు వీలుంటుంది.
16) ఈద్ నమాజ్ తర్వాత ఇస్తే అది ఫిత్రా క్రిందికి రాదు.

ఈదుల్ ఫిత్ర్ విధులు

1) ఈదుల్ ఫిత్ర్ దినాన గుసుల్ (అభ్యంగ స్నానం) చేయాలి. మిస్వాక్ ఉపయోగించాలి. గోళ్ళను కత్తిరించుకోవాలి.
2) ఉన్నవాటిలో మంచి బట్టలు ధరించాలి. సువాసన పూసుకోవాలి.
3) ఈదుల్ ఫిత్ర్ నమాజుకు ముందు కొన్ని ఖర్జూరాలు తిని పోవాలి. ఆ ఖర్జూరాలు బేసి సంఖ్యలో ఉంటే మంచిది. ఖర్జూరం అందుబాటులో లేకపోతే ఏదయినా తీపి పదార్థం తిని వెళ్ళాలి.
4) ఈద్‌గాహ్‌కు పోయేటప్పుడు ఒకదారిన పోయి, వచ్చేటప్పుడు వేరే దారి గుండా రావాలి.
5) పండుగ నాడు ఆనందంగా, ఉల్లాసంగా గడపాలి. అయితే సంబ రాలు శృతి మించకూడదు సుమండి!

august 2012.indd 8 8/1/12 1:04 PM



హజ్రత్ అబూ బకర్ (ర) గారి ఘన కార్యాలు

హజ్రత్ అబూ బకర్ (ర) గారి ఘనకార్యాలు చాలానే ఉన్నాయి. వాటిలో మూడింటిని మాత్రమే ఇక్కడ ఇస్తున్నాము:
1) హజ్రత్ ఉసామా (ర) గారి సైన్య రవాణ 2) మూర్తదీన్ల (ధర్మభ్రష్టుల)కు వ్యతిరేకంగా యుద్ధభేరి. 3) ఖుర్ఆన్‌ను గ్రంథ రూపంలో సమీకరణ.

1) హజ్రత్ ఉసామా (ర) గారి సైన్య రవాణ:

హజ్రత్ అబూ బకర్ (ర) గారు ఖిలాఫత్ బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఉసామా (ర) గారి సైన్యాన్ని సాగనంపారు. రోమన్ దేశస్థులు ముస్లింలకు శత్రువులుగా వ్యవహరించేవారు. వారి తరఫు నుంచి అనుక్షణం ప్రమాదం పొంచి ఉండేది. ఆ ప్రమాదాన్ని నివారించే నిమిత్తం దైవప్రవక్త ముహమ్మద్ (స) తన మరణానికి కొద్ది రోజుల ముందు ఒక సైన్యాన్ని తయారు చేసి ఆ సైన్యానికి నాయకునిగా హజ్రత్ ఉసామా బిన్ జైద్ (ర)ను నియమించారు. అప్పుడు ఉసామా (ర) గారి వయసు 18 లేదా 20 సంవత్సరాలు మాత్రమే. ఉసామా (ర) గారి సైన్యం బయలు దేరడానికి రెండు రోజులు ఉన్నాయనగా దైవ ప్రవక్త (స) అనారోగ్యానికి గురయ్యారు. ప్రవక్త (స) వారి పరిస్థితి మరింత విషయమయంగా మారినప్పుడు ఈ సైన్యం మదీనా దగ్గర్లోని జుర్ఫ్ అను ప్రదేశంలో ఆగింపోయింది. ప్రవక్త (స) వారి మరణానంతరం మదీనాకు తిరిగి వచ్చేశారు.

హజ్రత్ అబూ బకర్ (ర) ముస్లింల ఖలీపాగా ఎన్నుకోబడిన తర్వాత ప్రవక్త (స) వారి మరణానంతరం మూడవ రోజు ఉసామా (స) గారి సైన్యాన్ని యుద్ధానికి బయలుదేరవలసిందిగా ఆదేశించారు. ప్రవక్త (స) వారి మరణానంతరం అరబ్బు స్థితి గతులు మారిపోయాయని, చాలా మంది ధర్మభ్రష్టులవుతున్నారని, మష్రికులలో కొందరు మదీనా మీద దాడి చేయాలనుకుంటున్నారని – ఇటువంటి ప్రమాదకర పరిస్థితిలో ఉసామా (ర) గారి నాయకత్వంలో సైన్యాన్ని సాగనంపడం సమంజసం కాదని, వారు ఇక్కడే ఉంటే శత్రువులను సమర్థవంతంగా ఎదుర్కొగల మని, మదీనా వాసులను కాపాడుకోవడం అప్పుడే సాధ్యమవుతుందని అనేక మంది పెద్దపెద్ద సహాబాలు సలహా ఇచ్చారు. కాని, ఎవరు ఎన్ని విధాల నచ్చజెప్పడానికి ప్రయత్నించినా హజ్రత్ అబూ బకర్ (ర) **'ఏ సైన్యాన్ని అయితే స్వయంగా దైవప్రవక్త (స) వెళ్ళమని ఆదేశించారో ఆ సైన్యాన్ని నేను ఎలా ఆపగలను?'** అని వారి మాటను త్రోసి పుచ్చారు. **'అల్లాహ్ సాక్షి! మదీనాలో ఏ ఒక్క మనిషి లేకుండా పోయినా, అడవి మృగాలు దాడి చేసి నన్ను చీల్చి చెండాడినా (ఆరు నూరయినా, నూరు ఆరయినా) నేను దైవప్రవక్త (స) వారి వ్యతిరేకతను, అవిధేయతను అస్సలు సహించను'.** అన్నారు. హజ్రత్ ఉమర్ (ర) గారు కలుగజేసుకొని – **'ఉసామా (ర) వయసు చిన్నది. కాబట్టి సైన్య అధికారిగా వయసులో పెద్దవారు అనుభవజ్ఞులయిన వారిని నియమించడం శ్రేయస్కరం'** అని సలహా ఇచ్చారు. ఆ సమయంలో హజ్రత్ అబూ బకర్ (ర) కూర్చోని ఉన్నారు. ఒక్క ఉదుటన లేచి ఆగ్రహోదగ్రులయి ఉమర్ (ర) గారి గడ్డం పట్టుకుని – **'ఓ ఉమర్! నీ తల్లి నిన్ను పోగొట్టుకోగాక! ఏ వ్యక్తినయితే స్వయంగా దైవప్రవక్త (స) వారు సైన్యాధికారిగా నియమించారో ఆ వ్యక్తి స్థానంలో మరో వ్యక్తిని ఎలా నియమించగలను?'**

ఇలా ఎన్నటికి సాధ్యం కాదు. తర్వాత హజ్రత్ అబూ బకర్ (ర) ఉసామా(ర) గారి సైన్యాన్ని బయలుదేరవలసిందిగా ఆదేశించడమే కాక, సైన్యం తోపాటు చాలా దూరం వరకు వెళ్ళారు కూడా.

ఉసామా బిన్ జైద్ (ర) ఏడు వందల తన సైన్యాన్ని కమాండ్ చేస్తూ షామ్ దేశ సరిహద్దుల్లో ప్రవేశించి, రోమ్ సేనలతో యుద్ధభేరి మోగించారు. వారంతా పరాజితులయి పారిపోయేంత వరకు ఆయన తన పోరాట పటిమను నిర్విఘ్నంగా కొనసాగించారు. అమిత యుద్ధప్రాప్తితో తిరుగులేని విజేతగా మదీనా చేరుకున్నారు. ఈ యుద్ధానంతరం **'ప్రవక్త (స) వారి మరణానంతరం కూడా ముస్లింలో గల పోరాట పటిమ సన్నగిల్లలేదని, రెట్టింపయ్యింద'**ని శత్రువులకు తెలిసిపోయింది.

ఈ సంఘటనలో అనేక గుణపాఠాలు ఉన్నాయి:

1) సర్వకాల సర్వావస్థలందు దైవ ప్రవక్త (స) వారి విధేయత తప్పనిసరి.
2) దైవప్రవక్త (స) పట్ల విధేయత కనబర్చడంలో ముమ్మందుండాలి.
3) దైవ ప్రవక్త (స) వారి విధేయతలోనే విశ్వాసుల విజయం దాగుంది.
4) దైవప్రవక్తల్ని మినహాయించి ఎవరూ పాపరహితులు కారు.
5) అధిక సంఖ్యాకుల అభిప్రాయం ఖుర్ఆన్ మరియు హదీసుకు వ్యతిరేకంగా ఉంటే దానికి ఎటువంటి ప్రాధాన్యత లేదు.
6) పరస్పర విభేదాల్లో ఖుర్ఆన్ మరియు హదీసులను పరిష్కార మార్గాలుగా ఎన్నుకోవాలి.
7) హజ్రత్ అబూ బకర్ (ర) గారు దైవప్రవక్త (స) వారిని ఎంత గా అభిమానించే వారో తెలుస్తుంది.
8) సత్యం విషయంలో హజ్రత్ అబూ బకర్ (ర) గారి నిలకడ బోధపడుతుంది.

august 2012.indd 9 8/1/12 1:04 PM

అబ్దుల్లాహ్ అడియార్

అందరివారు అంతిమ దైవ ప్రవక్త ముహమ్మద్ (స)



ప్రియసోదరులారా! మీకు శాంతి కలుగుగాక!

ప్రపంచంలో ఎంతో శ్రేష్ఠధర్మం అయిన ఇస్లాం ముస్లిములకు మాత్రమే సంబంధించి నదైతే, దైవప్రవక్త ముహమ్మద్ (స) ముస్లిములకు మాత్రమే ప్రవక్త అయితే, ముస్లిమేతరుల ప్రతిస్పందన ఎలా ఉంటుంది? వారు నిస్పృహకు గురి కావచ్చు, ఈర్ష్యా - అసూయలకు గురికావచ్చు. చివరకు విద్వేషానికి దారితీయవచ్చు. కాని నిజం చెప్పాలంటే ఇస్లాం, దైవప్రవక్త ముహమ్మద్(స) తమ సొంతమని చెప్పుకునే హక్కు ఏ ముస్లింకూ లేదు. అంతే కాదు అలా చెప్పుకునే ఆధారం ఏదీ వారి వద్ద లేదు.

మరి,దైవప్రవక్త ఎవరన్నది ప్రశ్న. ఆయన ముస్లిములకు, క్రైస్తవులకు,హిందువులకు, నాస్తికులకు, హేతువాదులకు, ఇంకా చెప్పా లంటే ఎలాంటి ధర్మం లేనివారికి ప్రవక్తే. ఇలా చెప్పడానికి మనవద్ద అవసరమైన నిరూపణ దివ్య ఖుర్‌ఆన్‌లో ఉన్నది. **'దైవ ప్రవక్తలు'** అన్న అధ్యాయంలో దేవుడు **"మహాప్రవక్త ముహమ్మద్(స) యావత్ మానవాళికి కారుణ్యం"** అని పేర్కొన్నాడు.

"ఆయన మాకు కూడా ప్రవక్తేనా!" అని క్రైస్తవ సోదరులు అడగవచ్చు. **"అవును"** అన్నదే జవాబు. ఎందుకంటే, క్రైస్తవులు కూడా గ్రంథ ప్రజలేనని ముస్లిములు విశ్వసిస్తారు కనుక. ఖుర్‌ఆన్‌లో ఈ విషయమై **"గ్రంథ పజలారా! నిజంగా మా ప్రవక్త మీ మధ్యకు వచ్చాడు"** అని దేవుడు పేర్కొన్నాడు. క్రైస్తవుల మధ్యకు మహాప్రవక్త వస్తారన్న సూచనపై ఖుర్‌ఆన్ వాక్యంలో ఉంది. యావత్ మానవాళికి దైవప్రవక్త. అయితే క్రైస్తవులు ఈ వాద నను ప్రశ్నించవచ్చు. తమ గ్రంథాల నుంచి ఈ విషయమై రుజువు కోరవచ్చు. కొత్త నిబంధనలో స్వాంతన నిచ్చే వాని ఆగమనం గురించిన అధ్యాయంలో ఈ వాస్తవం స్పష్టంగా ఉంది. క్రీస్తు స్వయంగా తెలిపిన మాటలు ఇందులో ఉన్నాయి. అందులో ప్రస్తావించబడిన **"స్వాంతన నిచ్చువాని"** గుణగణాలకు ప్రవక్త ముహమ్మద్(స) గుణ గణాలకు మధ్య పూర్తి సారూప్యం ఉంది.

ఈ వాస్తవాన్ని క్రైస్తవులు గుర్తిస్తే, దైవప్రవక్త ముహమ్మద్(స) ను వారు తమ ప్రవక్తగా అంగీకరించి తీరుతారు.

హిందువులకూ ప్రవక్తే

ఒక అరేబియా నివాసి భారతదేశ హిందువులకు ప్రవక్త ఎలా అవుతారని మీరు అడగవచ్చు. కాని మనం హిందూ గ్రంథాలను చది వితే, ముఖ్యంగా రుగ్వేదంలో, భవిష్య పురాణంలో కొన్ని శ్లోకాలు ఎడారి నుంచి వచ్చే, ఒంటె అధిరోహించే ప్రవక్తను గురించి కనబడ తాయి. ఆ ప్రవక్త పేరు **'మహామథ్'**గా ప్రస్తావించ బడింది. అది మహాప్రవక్త ముహ మ్మద్(స) పేరు తప్ప మరొకటి కాదు.

నా ఈ విశ్లేషణ ఒక హిందూ పండితునికి ఆగ్రహ కారణం అయ్యింది. హిందూ పురాణాల్లో లేనిదంటూ ఏదీ లేదని వాదించాడు. కోపం పట్టలేక నన్ను తీక్షణంగా నిలదీస్తూ హిందూ ధర్మంలో లేని కొత్త సందేశం ఇస్లాంలో ఏముందో చెప్పమని ప్రశ్నించాడు. అతని ఆగ్రహం చూసి నేను చిరునవ్వుతో, ఇస్లాంలో ఎలాంటి కొత్త సందేశం లేదని అంగీకరించాను. అంతేకాదు, మునుపటి ప్రవక్తలు, దివ్య గ్రంథాలలోని సందేశం తప్ప కొత్త సందేశం ఏదీ ఇస్లాంలో లేదన్న ఖుర్‌ఆన్ సూక్తిని కూడా వినిపించాను.

ఆ వ్యక్తికి నా మాటలు నచ్చాయి. నేను ఇంకా ఏం చెప్పబోతానా అని ఆసక్తిగా వినడం ప్రారంభించాడు. హిందూ ధర్మంలోనూ దేవుని ఏకత్వం గురించిన సందేశం ఉంది. ఉపనిషత్తులు ఈ విషయాన్నే చెబుతున్నాయి. తమిళ సాధువు **'తిరుమూలార్'** అందుకే **'ఒకే దేవుడు' 'ఒకే ప్రజ'** అంటూ తీర్మానించాడు. కాని, అనేక దేవుళ్ళను ఆరాధించండని చెప్పే శ్లోకాలు, తాత్పర్యాలు కూడా ఉన్నాయి.

శిలా విగ్రహాల ఆరాధనను ఖండిస్తూ **'శివ వక్కియార్'** రాసిన గేయం ఉంది. అలాగే రాళ్ళు రప్పలను పూజించండని చెప్పే పాటలూ ఉన్నాయి.

ప్రాపంచిక జీవితంలో నీతి నియమాలకు సంబంధించిన బోధనలు ఇస్లాంలో మాదిరిగా హిందూ ధర్మంలోనూ ఉన్నాయి. అయితే వైరుధ్యాలు, అయోమయంతో కూడుకున్న వ్యాఖ్యలు ఆ ధర్మంలో ఎక్కువగా ఉన్నాయి.

"అందుకే మహాత్మగాంధి ఇస్లాం బోధనలను కల్తీ లేనివనీ, కాగా హిందువులు దార్శనికంగా, జీవన విధానం రీత్యా అయోమయంలో ఉన్నారని అంగీకరించవలసి వచ్చింది."

"హిందూ ధర్మంలో మనిషికి అత్యవసరమైన బోధనలు అనవసర వ్యాఖ్యలు కలగలిసి ఉన్నాయి. కాగా, ఇస్లాంలో మనిషికి అత్యవసరమైన బోధనలు ఒక క్రమపద్ధతిన ఉన్నాయి."

(మిగతాది 20వ పేజీలో)

august 2012.indd 10 8/1/12 1:04 PM

- అబ్దుల్ ఖాదిర్ ఉమ్రీ



ఇస్లాంఅన్నది అరబీ పదం. దీనికి భావం సమర్పణ. లొంగిపోవటం. విధేయత, **'అస్ల లామ్'** విశ్వప్రభువు అయిన అల్లాహ్‌కు ఉన్న ఉత్తమ పేర్లలో ఒకటి దీని అర్థం శాంతి ప్రదాత. **'ముస్లిం'** అంటే విశ్వకర్త,విశ్వప్రభువు అయిన అల్లాహ్‌కు తనను తాను సమర్పించుకునేవాడు. జీవితంలోని సమస్తరంగాల్లో ఆయనకు విధేయత చూపేవాడు. **'నేను'** అన్న అహంభావాన్ని **'నాది'** అన్న మమకారాన్ని త్యజించి ఆ నిజప్రభువుకు లొంగిపోయేవాడు. దాసుడు తన నిజ ఆరాధ్యదైవానికి పరిపూర్ణం గా తన్ను తాను సమర్పించుకుంటే, ఆయనకు విధేయత చూపితే భౌతికంగా మానసికంగా నూ శాంతిని, తృప్తిని, ఆనందాన్ని పొందు తాడు, ఈ నిర్వచనం వెలుగులో **'ముస్లిం'** అంటే స్వయంగా ప్రశాంతంగా జీవిస్తూ, లోక శాంతిని కాంక్షించేవాడు అని భావం.

ముస్లిం సముదాయం విశ్వాసం ప్రకారం ముహమ్మద్(స) అంతిమ దైవప్రవక్త. దివ్య ఖుర్‌ఆన్ అంతిమ దైవగ్రంథం. గతంలో మానవులకు **'రుజుమార్గం'** చూపడానికి వారి బ్రతుకుల్ని తీర్చి దిద్దడానికి వారిలో దైవభీతిని పెంపొందింపజేసి చెడునడత నుండి వారిని కాపాడి శాంతియుత సహజీవనానికి, సుభ శ్రేయాలతో కళకళలాడే సమాజ నిర్మాణానికి మార్గం సుగుమం చేయడానికి విశ్వప్రభువు అయిన అల్లాహ్ తరపు నుండి ఎందరో పరి శుద్ధాత్ములు ప్రభవింపజేయబడ్డారు. దైవ ప్రవక్తల పరంపరలో హజ్రత్ నూహ్, హజ్రత్ ఇబ్రాహీం, హజ్రత్ మూసా, హజ్రత్ ఈసా (యేసు) అంతిమ దైవప్రవక్త ముహమ్మద్(స) ప్రముఖులు. అందరిపై కారుణ్య ప్రభువు తరుపు నుండి శాంతి వర్షించుగాక!

దైవప్రవక్తలందరినీ విశ్వసించి వారి మధ్యన విభేదాలు చూపకుండా వారి సందేశాన్ని అంగీకరించి వారిని అనుసరించినవారు ప్రతి కాలంలో ముస్లిములుగానే పరిగణించ బడ్డా రు. అంతిమ దివ్యగ్రంథం **'ఖుర్‌ఆన్'** చారిత్రా త్మక ఈ వాస్తవానికి సజీవ సాక్షి.
దైవప్రవక్తలందరూ మానవులే అయితే మానవ సముదాయంలో అత్యుత్తములు, సజ్జ నులు, సత్యసంధులు, నీతిమంతులు, న్యాయ శీలురు,విశ్వనీయులు, సౌశీల్యవంతులు,మాన ధనులు, నిష్కల్మష మనస్కులు, మానవమహో పకారులు, శాంతిప్రియులు. ఈ మహానుభావు లందరూ మానవ వినాశానికి మూలకారణ మైన అంటరానితనాన్ని, వర్గ దురభిమానాన్ని, జాత్యాహంకారాన్ని, ముఠా కక్షల్ని ఖండిం చారు. మానవ జాతి ఐక్యతను, విశ్వజనుల సమైక్యతను, పరస్పర ప్రేమైక సహ జీవనాని కి రాచబాట చూపించారు.

మానవులందరూ అల్లాహ్ దాసులే, ఆదం హవ్వాల సంతానమే. పరస్పరం సోదరులే అని లోకానికి చాటి చెప్పారు. బంగారు కుటుంబాల ను కుప్ప కూల్చే మద్యపానం, జూదం, వడ్డీ వ్యాపారం, వ్యభిచారానికి వ్యతిరేకంగా ఉద్య మించారు. మానవతను పరిరక్షించడానికి, మానవీయ విలువలను పెంపొందింపజేయ డానికి నిరంతరం శ్రమించారు.

పేదవారిని దోచుకునే ధనవంతులకు వ్యతిరే కంగా, బలహీనుల్ని పీడించే బలవంతులకు వ్యతిరేకంగా, తమ విధ్యుక్త ధర్మాన్ని మరిచి దురాశపరులుగా, అవకాశవాదులుగా ధనవం తులు తొత్తులుగా, అధికారుల పనిముట్లుగా, పరాన్న జీవులుగా మెలిగే మతగురువులకు వ్యతి రేకంగా ధ్వజమెత్తారు. పేదవారికి, పీడితులకు అండగా నిలిచారు. ధర్మ సంస్థాపన కోసం నడుం బిగించారు.
జనులారా! ఈ జీవితం క్షణభంగురం. మిమ్మల్ని పరీక్షిండానికి దైవం జీవన్మరణాలను పుట్టిం చాడు. మరణానంతరం న్యాయశీలుడైన అల్లాహ్ సన్నిధిలో సమాధానం చెప్పుకోవలసి ఉంది కనుక అప్రమత్తంగా మసలుకోండని మానవుల్లో జవాబుదారీ భావనను జనింపజేయ డానికి కృషిచేశారు.

ఫలితంగా సత్యతిరస్కారులు, స్వార్థపరులు, అధికారపిపాసులు, కాళనాగులై సత్యసం ధులు, మానవమహోపకారులైన దైవప్రవ క్తలు, వారి అనుయాయములపై తిరగబడ్డారు. వారిని తిట్టారు. మాంత్రికులని, పిచ్చివాళ్ళని నీలాప నిందలు మోపారు. చంపేస్తామని బెదరించారు. అజ్ఞానుల్ని, క్రూరుల్ని వెంట బెట్టుకుని వారికి వ్యతిరేకంగా విద్వేషాగ్నిని రగిలించారు. అప్పుడు విశ్వప్రభువు అయిన అల్లాహ్ ఆజ్ఞ మేరకు ధర్మాన్ని సంరక్షించుట కొరకు, అధర్మాన్ని అంతమొందించడానికి దైవ ప్రవక్తలు, వారి అనుయాయులు ధైర్యసాహసా లను ప్రదర్శించారు. కరవాలం చేతపట్టి సత్య ధర్మధ్వజవాహకులుగా రూపొంది మానవ – వినాశానికి మూల కారకులైన దుష్టశక్తులపై విజృంభించారు.
ఇలా చేయడం సమంజసం సహేతుకం. అధ ర్మం, అన్యాయం, రాక్షసత్యం ఎంత మాత్రం కాదు. శరీరంలో ఏదైనా అవయవం విషపూరి తమైతే మనిషి ప్రాణాన్ని కాపాడటానికి దాన్ని తొలగించడం తప్ప వేరే మార్గం లేదు. అలాగే ప్రజల హక్కుల్ని కాలరాసే దుర్మార్గుల్ని, ప్రజల ను రేయింబవళ్ళు భయా కాంత్రులను చేసే నేరస్థులను, కామాంధులను శిక్షించకపోవడం అన్యాయం, మూర్ఖత్వం, మానవతకే విరుద్ధం. శాంతి స్థాపన జరగా లంటే విచ్ఛిన్నకరశక్తుల్ని అంతమొందించడం వినా మార్గాంతరం లేదు. హేతుబద్ధమైన ఈ వాస్తవాలను భగవద్గీత కూడా పేర్కొంటుంది.
ధర్మయుద్ధం ఆవశ్యకత, ప్రాముఖ్యత, భగ వద్గీత వెలుగులో...మహాపాపాలు (1) ఇంద్లకు నిప్పటించటం. (2) విషము పెట్టి అమాయ కులను చంపటం. (3) ఆయుధాలను ధరించి జనుల్ని హింసించటం. (4) ఇతరుల ధనాన్ని అధర్మంగా అపహరించటం. (5) ఇతరుల భూమిని దౌర్జన్యంగా ఆక్రమించుకోవటం (6) ఇతరుల భార్యలను హరించటం. (చూడండి గీతా మకరందము పేజి 209)
'దుర్మార్గులను సహించడం అపకీర్తి, గౌరవం గా బ్రతికే వ్యక్తికి అపకీర్తి, చావుకంటే అధిక మైనది'. (భగవద్గీత2:34)
కనుక "ఉత్తిష్ఠ" ఉత్తష్ఠత! తెమ్ము! కార్య శూరు డవు కమ్ము! కర్తవ్యమును పాలింపుము అని శ్రీ కృష్ణుడు అర్జునితో అన్నారు. (చూడండి గీతామకరందం పేజి 218లో)
అర్జునుడు యుద్ధభూమినందు నిలబడి ఉన్న బంధువులందరినీ బాగుగ పరికించి, దయార్ద్ర హృదయుడై దు:ఖిస్తూ ఇలా అన్నాడు.

(మిగతాది 20వ పేజీలో)

august 2012.indd 11 8/1/12 1:05 PM

- ముహమ్మద్ ఖాన్

పవిత్ర ప్రదేశం



కర్మభూమి, నేటి దుస్థితిని
విశదీకరించడం ఏ కవికి సాధ్యం? ఇప్పటికయినా
అది, నందనవనంగా తీర్చిదిద్దడం, మన తక్షణ కర్తవ్యం!
చలనం లేని మన శరీరాలకు
శాశ్వత పరిష్కారం చూపే
ఏకైక పవిత్ర ప్రదేశం, మన స్మశానం, కాదా? అని ప్రశ్నిస్తున్నా

మనం, స్మశానాన్ని నిర్లక్ష్యముగా విడిచి
అశాశ్వత గృహం కోసం, శాశ్వతముగా
ప్రాకులాడుతూ, నిత్యం కాలం వెళ్ళబుచ్చుతుంటాము.
ఊపిరి ఉన్నంత వరకూ, మనం
పాలరాతి కట్టడాలతో
అద్దాలు, మిరిమిట్లుగొలిపే విద్యుత్ తోరణాలతో
చందన పందిరి మంచాలతో తాత్కాలికంగా
కోరిన సుఖం పొందుతూ బంగ్లాలలో నివశిస్తూ
రాత్రికీ పగటికీ తేడా తెలియని రీతిలో
ఎయిర్ కండీషన్ అమరికలతో
ఎలాంటి అరమరికలు లేని
పాలరాతి భవంతులలో మనము కులుకుతుంటాము.

స్మశానాన్ని భయభ్రాంత
ప్రదేశముగా అభివర్ణిస్తూ పిట్ట కథలతో
భట్టి విక్రమార్కు కథలతో
భయానక వాతావరణం సృష్టించి
ఆ పవిత్ర స్థలాన్ని అపవిత్రం చేస్తూ
మనం, వర్ణించలేని విధముగా మూర్ఖముగా ప్రవర్తిస్తూ
మూర్ఖంగానే, ఆ ప్రదేశంలో కలిపోతాము!

స్మశానం, దక్కడమనేది ఊహకందని అంశం
మనిషి ఏ క్షణంలో, ఏ పరిస్థితిలో, ఏ ప్రదేశములో
ఎక్కడ. ఎప్పుడు? ఎలా? నిర్దేశమవుతాడో
ఊహకందని యదార్థం! ఎన్ని అనాథల శవాలు
గ్రామ పంచాయితి సేవకు అంకితంగాలేదూ!?

హూ పరిపాలనం

మంచి ఇల్లు

•ఖుర్‌ఆన్ చదవబడే ఇల్లు ఆకాశ వాసుల దృష్టికి మిలమిల మెరిసే భువి తారకల్లా అగుపిస్తుంది.
•దానశీలుని గృహం స్వర్గాన్ని పోలి ఉంటుంది.
•అనాథలను ఆశ్రయం ఇచ్చి ఆదరించే ఇల్లు అన్ని నివాసాల కన్నా ఘనతరమైనది.
•అల్లాహ్ ఓ ఇంటివారిని బాగు చేయదలిస్తే వారికి ధార్మిక అవగాహన కల్గించడంతోపాటు, ధర్మానికి సంబంధించిన అనేక నిగూఢాంశాలను వారికి బోధ పరుస్తాడు. అలా వారిలోని పిల్లలు పెద్దల్ని అభిమానిస్తారు, గౌరవిస్తారు. అల్లాహ్ వారి అవసరాలను తగ్గించి ఆర్థికంగా వారని మెరుగు పరుస్తాడు. వారి లోపాలను వారే స్వయంగా గ్రహించి వాటి నుండి దూరంగా ఉండే సద్బుద్ధిని వారికి అనుగ్రహిస్తాడు. అలాగే ఓ ఇంటిని అల్లాహ్ కీడు చెయదలిస్తే వారి మానాన వారిని వదిలేస్తాడు.
•అల్లాహ్ ఏ ఇంటి మేలును కోరుతాడో ఆ ఇంటి వారిలో పరస్పరం ప్రేమానురాగాలు, మమతావాత్సల్యాలను సృజింపజేస్తాడు.
•అల్లాహ్ పరిశుద్ధుడు. పరిశుద్ధమైన వాటినే స్వీకరిస్తాడు. అల్లాహ్ పవిత్రుడు, పవిత్రతనే ఇష్టపడతాడు. అల్లాహ్ పరమ దానశీలుడు దాతృత్వాన్ని ప్రేమిస్తాడు. కనుక మీరు మీ ఇంటిని, పరిశుద్ధంగా, పవిత్రంగా ఉంచండి. యూదుల్లా అయిపోకండి.

తల్లిదండ్రుల సేవ

•తల్లిదండరడులతో మంచిగా ప్రవర్తిస్తే ఆయుష్షు పెరుగుతుంది. అబద్ధ మాడటం వల్ల ఉపాధిలో శుభం నశిస్తుంది. (అల్లాహ్‌తో చేసుకునే) దుఆ విధిరాతను సయితం తిరగ రాస్తుంది.
•మీ తల్లిదండ్రులతో మృదువుగా మాట్లాడండి. మీ సంతానం మిమ్మల్ని గౌరవిస్తుంది. మీరు శీలవంతులయి ఉండండి. మీ స్త్రీలు కూడా శీల వతులయి ఉంటారు.
•తల్లి పాదాల క్రింద స్వర్గం ఉం ది.
తల్లిదండ్రుల మనస్సు నొప్పించడం వారి అవిధేయత అవుతుం ది.
తల్లిదండ్రుల సేవ చేసి పుణ్యం కట్టుకునే వారికి, దైవవిధేయత గలవారికి స్వర్గంలో **'ఇల్లియ్యూన్'** లో గొప్ప స్థానం లభిస్తుంది.
•నువ్వు మరియు నీకు చెందిన సమస్తం నీ తండ్రిదే.
•మంచి కార్యాల్లో తల్లిదండ్రుల విధేయత దైవ విధేయతతో సమానం. (ధర్మ పరిధిలో) వారి వ్యతిరేకత అల్లాహ్ వ్యతిరేకతతో సమానం.
•తల్లితండ్రులపై ఒట్టు వేయడాన్ని దేవుడు నిషేధించాడు.
•దేవుడు తల్లి విషయంలో మూడుసార్లు, తండ్రి విషయంలో రెండు మార్లు మంచిగా మసలుకోమని తాకీదు చేశాడు. మరియు బంధువుల ను ఆదరించి, అభిమానించండి అని ఉపదేశించాడు.

august 2012.indd 12 8/1/12 1:05 PM

ముస్లిం జీవితానికి సంబంధించిన ముఖ్యమైన ప్రశ్నలు

అనువాదం:
ముహమ్మద్ అజీజుర్రహ్మాన్



ప్రశ్న: నక్షత్రాలను ఆశ్రయించి వర్షం కురిపించమని అర్థింటం ఎప్పుడు షిర్కె అక్బర్ అవుతుంది? ఎప్పుడు షిర్కె అస్గర్ అవుతుంది?

జ: దైవప్రణాళికతో నిమిత్తం లేకుండానే నక్షత్రాలు తమప్రభావం చూపుతామని నమ్మి, వర్షాన్ని నక్షత్రం వైపుకు అంటగట్టే వాడు షిర్కె అక్బర్ (పెద్ద తరహా షిర్క్) కు ఒడిగట్టాడు.

మరెవరయితే దైవప్రణాళికననుసరించి నక్షత్రాలు రంగ ప్రవేశం చేస్తాయనీ, అల్లాహ్ ఫలానా నక్షత్రాన్ని వర్షం కురవ టానికి ముఖ్య కారణంగా చేస్తాడని, ఫలానా నక్షత్రం ఆకాశంలో కనిపించినపుడు వర్షం కురుస్తుందని నమ్మకం ఉంచాడో అతని ఈ నమ్మకం అధర్మం. (హరామ్) అవుతుంది. ఇదే షిర్కె అస్గర్‌గా కూడా భావించబడుతుంది. ఎందుకంటే అతను షరీయత్ పరమయిన ఎలాంటి ఆధారం, నిదర్శనం లేకుండానే, హేతుబద్ధంగా కూడా ఎలాంటి ప్రమాణం లేకుండానే ఒక మూఢ నమ్మకాన్ని కల్పించుకున్నాడు. అయితే ఏడాదిలోని వివిధ రుతువులను, వాతావరణాన్ని ఆధారంగా చేసుకుని ముందస్తు వర్ష సూచన చేయటం సమ్మతమే.

ప్రశ్న: పాపాలు ఎన్ని రకాలు?

జ: పాపాలు రెండు రకాలు.

(1) పెద్ద తరహా(కబీరా)పాపాలు.

ప్రశ్న:చిన్న తరహా(సగీరా) పాపాలు. పరిగణించే పరిస్థితులు కూడా ఉంటాయా?

జ: అవును. ఉంటాయి. మనిషి తాను చేసే పాపకార్యాలపై ఏ మాత్రం సిగ్గు పడకుండా మాటిమాటికీ చేస్తూ ఉండటం, వాటిని చాలా చిన్న తప్పులుగా భావించి నిశ్చింతగా ఉండటం, పైగా వాటి పై గర్వపడటం, పబ్లిగ్గా చేస్తూ తిరగటం–ఇలాంటివన్నీ పెద్ద పాపాల కు దారి తీస్తాయి.

ప్రశ్న: పశ్చాత్తాపం (తౌబా) గురించి ఏమని ఆజ్ఞాపించబడింది? పశ్చాత్తాపం ఎట్టి పరిస్థితిలో ఆమోదించబడుతుంది?

జ: సాధ్యమైనంత తొందరగా మనిషి తన తప్పుపై సిగ్గు పడి క్షమా పణ వేడుకోవాలి. మనిషి వల్ల తప్పు జరిగిపోవటం ఏమంత తీవ్ర మైన విషయం కాదు. తప్పు అనేది మనిషి నైజంలోనే అంతర్లీనమై ఉంది. ఈ నేపథ్యంలో మానవ మహోపకారి ముహమ్మద్ (స) ఏమన్నారో చూడండి:

"ప్రతి మనిషి దోషమున్నవాడే. అయితే దోషుల్లో అత్యుత్తములెవరంటే తప్పు జరగ గానే పశ్చాత్తాపం చెందేవారు" (తిర్మిజి)

ఆయన (స) ఇంకా ఇలా ప్రబోధించారు:

"ఒకవేళ మీరు తప్పు చేయకపోతే అల్లాహ్ మిమ్మల్ని తుదముట్టించి మీ స్థానంలో మరో సముదాయాన్ని తీసుకు వస్తాడు. వారు తప్పులు చేసి క్షమాభిక్ష (ఇస్తిగ్ఫార్) వేడుకుంటారు. అల్లాహ్ వారిని మన్నించి వదలి పెడతాడు" (ముస్లిం)

అయితే చేసిన తప్పుపై సిగ్గుతో కుమిలిపోకుండా, తాను చేసింది ముమ్మాటికీ కరెక్టే అని మంకు పట్టు పట్టడం అతి పెద్ద తప్పు. పశ్చాత్తాపం చెందటంలో తాత్సారం చేయటం కూడా మంచిది కాదు. ఈ పూర్వ రంగంలో ఉన్న దైవాదేశం ఏమిటో చూడండి:

"అవివేకం వల్ల చెడు కార్యానికి పాల్పడి, (వెంటనే రుజువర్తనులై) పశ్చాత్తాప పడతారు. పశ్చాత్తాపం చెందినవారి పశ్చాత్తాపాన్ని అల్లాహ్ ఆమోది స్తాడు."

పశ్చాత్తాపం (తౌబా) స్వీకారయోగ్యం కావటానికి క్రింది షరతులకు కట్టుబడాలి:– (1) చేసిన తప్పు నుండి వెంటనే మరలి రావాలి. (2) గతంలో జరిగిన పాపాలపై సిగ్గుతో కుమిలిపోవాలి. (3) ఇక మీదట ఆ పాపాలకు పాల్పడబోనని దృఢ సంకల్పం చేసుకోవాలి. (4) ఒకవేళ ఆ పాపాలు సాటి మానవుల హక్కులతో ముడిపడి ఉంటే ఆ బాధితుల హక్కులు తిరిగి ఇవ్వాలి.

ప్రశ్న: ప్రతి పాపానికి పశ్చాత్తాపం (తౌబా) చేసుకోవచ్చా? పశ్చాత్తాప గడువు ఎప్పటి వరకుంది? పశ్చాత్తాపం చెందేవాడికి లభించే ప్రతిఫలం ఏమిటి?

జ: అవును. ప్రతి పాపానికి పశ్చాత్తాపం చెందే అవకాశముంది. సూర్యుడు పడమటి దిక్కున ఉదయించేవరకూ పశ్చాత్తాపద్వారం తెరచు కునే ఉంటుంది. లేదా మనిషికి మరణఘడియలు సమీపించి అపస్మారక స్థితికి చేరక ముందు వరకూ ఈ అవకాశం ఉంటుంది. పశ్చాత్తాపం చెందేవాడు తన పశ్చాత్తాప విషయంలో సంకల్పశుద్ధి కలిగి ఉంటే అల్లాహ్ అతని పాపాలను పుణ్యకార్యాలుగా మార్చి వేస్తాడు – ఒక వేళ అతని పాపాల పుట్ట అంబరాన్ని అంటుకుంటున్నా సరే.

ప్రశ్న: ఒక ముస్లిం పరి పాలకునికి గల హక్కు ఏమిటి?

జ: సానుకూల పరిస్థితిలోనూ,ప్రతికూల పరిస్థితిలోనూ పరిపాలకుని మాట వినాలి. అతని ఆజ్ఞల్ని మనస్ఫూర్తిగా శిరసావహించాలి. ఒకవేళ అతను వేధించినా సరే అతనికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయ కూడదు. అతన్ని శపించకూడదు. అతను పాపం, అవిధేయత కార్యాలు చేయమని ఆజ్ఞాపించకుండా ఉన్నంతవరకూ అతనికి విధేయులై మసలుకోవాలి. అతని విధేయతను దేవుని విధేయతలో ఒక భాగంగా భావించాలి. పరిపాలకుని యోగ క్షేమాలను కోరతూ ప్రార్థించాలి. ఒక వేళ ఏ ముస్లింకయినా పాపకార్యానికి సంబంధించి ఆజ్ఞాపిస్తే దాన్ని పాలించకూడదు. సత్కార్యాలలో హృదయపూర్వకంగా సహకరించాలి. శిరసావహించాలి. ఈ విషయమై మహనీయ ముహమ్మద్(స) ఏమని ఉపదేశించారో చూడండి:

"అమీర్ (నాయకుని) మాట వినండి, అతనికి విధేయులై ఉండండి, ఒకవేళ మీ వీపుపై కొరడా ఝళిపించబడినా, మీ సొమ్ము తీసేసుకో బడినా సరే–మీరు అతని మాట వినండి, విధేయతచూపండి."

(ముస్లిం)

ప్రశ్న: మంచీ–చెడుల విషయంలో దేవుని యుక్తికి సంబంధించి విన్న వించుకోవటం సమంజసమేనా?

జ: అవును. మంచీ–చెడుకి సంబంధించి యుక్తిని అర్థించటం సబబే. కాని ఈ అర్థింపు విశ్వాసాన్ని (ఈమాన్) ఆచరణను, మానసిక స్థిమి తాన్ని అనిశ్చితికి లోను చేయకుండా ఉండాలన్నది షరతు.

august 2012.indd 13 8/1/12 1:05 PM

– జమాల్ షత్తీ
(ఐపిసి జనరల్ మేనేజర్)



విశ్వాస వికాసానికి విలువైన సూత్రాలు

సజ్జన సాంగత్యం



స్నేహం తప్పనిసరి అంటారా?

స్నేహం – అదో నీడ లాంటిది...ఎండ తీవ్రత పెరిగిన కొద్దీ దాని అవసరం అధిక మవుతూనే ఉంటుంది. భూఫలాలు, పూలు రుతువును బట్టి కాస్తుంటాయి.

స్నేహం–అది నిరతం సుమధుర ఫలాలిచ్చే మహా వృక్షం...అన్ని వేళలా సుగంధ పరి మళాల్ని వెదజల్లే పూవనం. లోపాలను దూరం చేసి మనకు నిండుతనాన్నిచ్చే వాడు, మనదైన ప్రతి వస్తువును తనదిగా భావించి కాపాడేవాడు, మనపై ఉన్న భారా న్ని తగ్గించేవాడు, మన ముఖ కవళి కలతో మనో వేదనను గ్రహించువాడు, కష్ట సమయంలో మనల్ని ఆదుకొనువాడు, విజయం సాధిస్తే వెన్ను తట్టి ప్రోత్సహించే వాడు, పరాజయం పాలైతే ధైర్యం చెప్పి వెన్నుదన్నుగా నిలచేవాడు ఒకడు మనలోని ప్రతి ఒక్కరికి అవసరం. ఆ వ్యక్తి మనమే అయి ఉంటే మరీ మంచిది.

స్నేహం ఎవరితో చేయాలి?

'మనిషి అతని స్నేహితుని మతధర్మం మీద ఉంటాడు' అని దైవ అంతిమ ప్రవక్త ముహమ్మద్ (స) వారు సెలవిచ్చారు. కాబట్టి తలచెడ్డ వాళ్ళతో స్నేహం చేస్తే మనశ్శాంతి తలకూడదన్న విషయాన్ని గుర్తుంచుకొని మరీ మసలుకోవాలి. ప్రతి విషయంలో యుక్తాయుక్తాల గురించి ఆలోచించేవారు, దైవానికి భయపడేవారు, మృదుస్వభావులు, మన్నించే గుణం గల వారు, సృజనాత్మకత గలవారు, సకారాత్మ కంగా స్పందించేవారినే స్నేహితులుగా ఎంచుకోవాలి.

స్నేహాన్ని ఎలా కొనసాగించాలి?

'పరస్పరం సలామ్ చేసుకోవడం అనేది ప్రేమానురాగాలను పెం పొందిస్తుంది'అని, 'మీ సోదరునితో నగుమోము మీ సంభా షణ సయితం మీకు పూణ్యాన్నిస్తుంది' అన్నారు ప్రియ ప్రవక్త ముహమ్మద్ (స). మనం మన స్నేహితులతో మంచి స్థితిలో కలిసి ఉన్నట్టే కష్టకాలంలో సయితం అండ గా నిలవాలి, వారు దుఃఖస్థితికి లోనైతే స్నేహపరామర్శను అందివ్వాలి. వారు రోగ గ్రస్తులయితే నెరుగా వెళ్ళి వారిని పరామ ర్శించాలి. **'మీరు రోగిని పరామర్శిస్తున్నం త కాలం స్వర్గంపు తాజా ఫలాలు ఏరు కుంటూ ఉంటారు'** అని ప్రియ ప్రవక్త ముహమ్మద్ (స) వారు సెలవిచ్చారు. ఒకవేళ వీలు కుదరకపోతే కనీసం ఫోను ద్వారా గానీ, ఈమెయిల్, ఎస్ఎమ్ఎస్ ద్వారాగాని యోగక్షేమాలు తేలుసుకోవాలి.

సహనం -స్థయిర్యం



ధర్మమార్గంలో కష్టాలొస్తే ఏం చేయాలి?

'అల్లాహ్‌కు ఎవరెంత ఇష్టులై ఉంటారో **అల్లాహ్ వారిని అంతే పరీక్షిస్తాడు. ఆ విష యంలో ప్రవక్తలు అగ్రగణ్యులు'** అన్నారు దైవ అంతిమ ప్రవక్త ముహమ్మద్ (స). కాబట్టి మనం ఎంత కాలమయితే పరీక్షల్ని ఎదుర్కొంటూ ఉంటామో అంత కాలం మనం అల్లాహ్ ప్రేమకు, కరుణానుగ్రాహ లకు ఎక్కు పాత్రులం అవుతూ ఉంటాము. కష్ట కాలంలో సహనం, దుఆకు మించిన ఆయుధం లేదు. సత్యధర్మాన్ని స్వీకరిం చేందుకు సాహసించిన మనం నిత్యం ధర్మమార్గాన సహనస్థయిర్యాలు ప్రసా దించమని కరుణామయుడయిన అల్లాహ్ ను వేడుకుంటూ ఉండాలి.

కష్ట సమయంలో ఎవరయితే సహన స్థయి ర్యాల్ని కనబరుస్తారో వారికి అల్లాహ్ లెక్క లేనంత ఉపాధిని ప్రసాదిస్తాడు. ఒకవేళ ధర్మాన్ని కాపాడుకునేందుకు ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి వలస పోవలసి వచ్చినా వెనుకాడ కూడదు. అల్లాహ్ తన ప్రియ దాసుల లక్షణాల్ని తెలిజేస్తూ ఇలా అంటు న్నాడు: **"మేము ఏదో ఒక విధంగా మిమ్మల్ని పరీక్షిస్తూ ఉంటాము. భయంతో, ఆకలిదప్పికలతో, ధన, ప్రాణ, నష్టాలతో, పండ్ల కొరతతో పరీక్షిస్తాము. సహన మూర్తులకు శుభవార్త ఇవ్వండి. వారి కెప్పుడు ఏ ఆపద వచ్చినా 'మేము ఖుద్దుగా అల్లాహ్‌కు చెందిన వారము. మేము మర లిపోవలసింది కూడా ఆయన వద్దకే కదా!' అని అంటారు. వారిపై వారి ప్రభువు దయానుగ్రాలు, కరుణ కటాక్షాలు ఉన్నా యి. సన్మార్గాన్ని పొందినవారు కూడా వీరే".** (బఖరా: 155-157)

మృదుత్వం - క్షమాగుణం

ధర్మం చాలా సులువైనది.

సులభమయినవాటినే అది ఆదేశి స్తుంది. కాబట్టి మనం సయితం ప్రజల పట్ల మన్నింపుల వైఖరిని కలిగి ఉండాలి. **'నిశ్చయంగా అల్లాహ్ మృదుస్వభా వుడు, మృదుత్వాన్ని ఆయన ఇష్టపడతాడు'** అని

august 2012.indd 14 8/1/12 1:05 PM



దైవ ప్రవక్త ముహమ్మద్ (స) వారు సెలవిచ్చారు. మనం మృదుత్వం, మన్నింపుల వైఖరి కలిగి ఉండడం వల్ల అల్లాహ్ ప్రేమకు పాత్రు లం అవుతాము. కాగా కారిన్యం, కరకుదనాల వల్ల నష్టం కలిగే అవకాశాలే ఎక్కువ. అల్లాహ్ మన సౌలభ్యాన్ని కోరుకుంటాడు. మనల్ని సంకట స్థితికి లోను చేయడం ఆయన అభిమతం కానే కాదు. **'ఏ విషయంలో మృదుత్వం ఉంటుందో అది వికాస మొందుతుంది. మరే విషయంలో మృదుత్వం ఉండదో అది కుంచించుకుపోతుంది' అని మాధ్యాన్ని, మత దురభిమానాన్ని ప్రదర్శించేవారు సర్వనాశనమవుతారు'** అని అన్నారు ప్రవక్త మహనీయ ముహమ్మద్ (స). కాబట్టి మనం, ఆప్తులతో, బంధు వులతో, ఇరుగుపొరుగువారితో మృదువుగా మెలగాలి. మన కోసం దేన్నయితే మనం ఇష్ట పడతామో దాన్నే ఇతరుల కోసంసయితం ఇష్ట పడాలి. మన మేలుతోపాటు అందరి మేలును కోరుకోవాలి.

దైవ నామ సంస్మరణ

'గుర్తుంచుకోండి! అల్లాహ్ నామస్మరణ తోనే మనసులు నెమ్మది స్తాయి'. (అర్రాద్: 28)

దైవనామ స్మరణ హృదయాలకు జీవం వంటిది. **'అల్లాహ్ సుకీర్తన గలది సచేతన హృదయం అని, అది లేని హృదయం మృత హృదయం'** అని దైవ ప్రవక్త (స) సెలవిచ్చారు. కాబట్టి అనుక్షణం అల్లాహ్ ను స్మరిస్తూ ఉండాలి. ఆయన ఘనకీర్తి చాటుతూ ఉండాలి. ఆయన వరానుగ్రహాలకుగానూ కృతజ్ఞతలు చెల్లించుకుంటూ ఉండాలి. రేయింబవళ్ళల్లో ఆయన్ను ఎలా స్తుతించాలో, ఏ దుఆలు చదవాలో నేర్చుకోవాలి.

అత్యధికంగా ఇస్తిగ్ఫార్ చదువుతూ ఉండాలి. ఇస్తిగ్ఫార్ వల్ల సంతానంలో, సంపాదనలో సమృద్ధి కలుగుతుంది. కరువు పరిస్థితి దూరం అవుతుంది. దైవ ప్రవక్త ముహమ్మద్ (స) వారు రోజుకు 70 సార్లు ఇస్తిగ్ఫార్ చదివేవారంటే అదెంతటి ఘనతర ప్రార్థన అయి ఉంటుందో ఆలోచించండి.

దిక్సూచి అవసరం




'నేను బోధకునిగా చేసి పంప బడ్డాను' అని 'ధార్మిక పండితులు ప్రవక్తల వారసులు – ప్రవక్తలు వారసత్వంగా ఏ ఆస్తిని వదిలి వెళ్ళరు, జ్ఞానం తప్ప' అని దైవ ప్రవక్త ముహమ్మద్ (స) వారు సెలవిచ్చారు. మనం ఎక్కడ ఉన్నా మనకు దిక్సూచి కాగలిగే ఒక గురువు తప్పనిసరిగా ఉండేటట్లు చూసుకోవాలి. మనం నివసించే ప్రాంతంలో ధర్మపరాయణు డయిన పండితుడు ఎవరో తెలుసుకొని వారి శిష్యరికంలో చేరడం ఎంతో అవసరం. మంచి గురువు శిక్షణతో మనం ఇటు మన కుటుంబానికి, అటు పూర్తి సమాజానికి ప్రయోజన కారిగా మారగలం. పిల్లల పట్ల ప్రేమ, పెద్దల పట్ల గౌరం ఎంత అవసరమో గొప్పవారయిన గురువుల పట్ల విధేయత అంతే అవసరం. అలాగే మన ప్రాంతంలో ప్రజా, ధార్మిక సేవలు అందించే సంస్థలతో సత్సంబంధం ఏర్పరచుకోవాలి. వీలయితే సభ్యులుగా చేరాలి.

కొన్ని ప్రార్థనలు

పరస్పరం కలుసుకునేటప్పుడు: అస్సలాము అలైకుమ్ వ రహ్మతుల్లాహి వ బరకాతుహు

ప్రతి నమాజు తర్వాత: 33 సార్లు సుబ్హాన ల్లాహ్ 33 అల్హమ్దు లిల్లాహ్ 34 సార్లు అల్లాహు అక్బర్ చదవాలి.



నిద్ర మేల్కొన్నప్పుడు: అల్‌హమ్దులిల్లాహిల్లజీ అహ్యానా బాదమా అమాతనా వ ఇలైహిన్నుషూర్.

పాపమన్నింపు కోసం: అస్తగ్ఫిరుల్లాహ రబ్బీ మిన్ కుల్లి జన్‌బిన్ వ ఖతీఅతిన్ వ అతూబు ఇలైహి.

రోగిని పరామర్శించేటప్పుడు: లా బాస తహూరున్ ఇన్షాఅల్లాహు లా బాస తహూరున్ ఇన్షాఅల్లాహు అజ్‌హిబిల్ బాస రబ్బన్నాసి వష్‌ఫి అన్తష్షాఫి లా షిఫాఅ ఇల్లా షిఫావుక షిఫాఅల్ లా యుగాదిరు సుఖ్‌మా.

తల్లిదండ్రుల కోసం: రబ్బిర్‌హమ్‌హుమా కమా రబ్బయానీ సగీరా.

భార్యపిల్లల కోసం: రబ్బనా హబ్‌లనా మిన్ అజ్‌వాజినా వ జుర్రియ్యాతినా ఖుర్రత అయునిన్ వజ్‌అల్నా లిల్‌ముత్తఖీన ఇమామా.

చెడు తలంపు కలిగినప్పుడు: అల్లాహుమ్మ లా ఖైర ఇల్లా ఖైరుక వలా తైర ఇల్లా తైరుక వలా ఇలాహ గైరుక.

ఏదైనా తిన్నప్పుడు త్రాగినప్పుడు: బిస్మిల్లాహ్

మస్జిద్‌లో ప్రవేశించేటప్పుడు: అల్లాహుమ్మఫ్‌తహ్లీ అబ్వాబ రహ్మతిక

దిష్టికి విరుగుడు: ఖుల్ అవూజను బిరబ్బిల్ ఫలఖ్, ఖుల్ అవూజు బిరబ్బిన్నాస్ సూరాలతోపాటు–ఉయాజు బికలిమాతిల్లాహి త్తామ్మతి మిన్ కుల్లి షైతానిన్ వ హామ్మతి, వ మిన్ కుల్లి ఐనిల్లామ్మతి.

నిరపేక్షత కోసం: అల్లాహుమ్మక్ఫినీ బిహలాలిక అన్ హరామిక అ అగ్నినీ బిఫజ్లిక అమ్మన్ సివాక్.

ధర్మసమ్మతమైన జీవనోపాధి కోసం: అల్లాహుమ్మ ఇన్నీ అస్‌అలుక ఇల్మన్ నాఫిఅ, వ రిజ్‌ఖన్ త్వయ్యిబా, వ అమలన్ ముతఖబ్బలా.

నరకముక్తి, స్వర్గ ప్రాప్తి కోసం: అల్లాహుమ్మ ఇన్నీ అస్‌ఆలుకల్ జన్నత వ అవూజుబిక మినన్నార్ (3సార్లు)

దీవెనలు: అల్లాహ్ మనందరికి ధర్మ మార్గం మీద సహన స్థయిర్యాలతోపాటు చిత్తశుద్ధిని, అంకితభావాన్ని, త్యాగనిరతిని మంచి ప్రతిఫలాన్ని, ప్రసాదించుగాక!

(ఆమీన్)

august 2012.indd 15 8/1/12 1:05 PM

కుటుంబ జీవనం మరియు ఇస్లాం

ఇస్లాం మానవాళిని శాంతి వైపునకు దైవ విధేయత వైపునకు పిలుస్తుంది. ఒకే దేవునికి పూర్తి విధేయత చూపాలంటుంది. అనేకమంది దేవుళ్ళు, అనేక కథలు మనశ్శాంతినివ్వవు. ఇవి స్వచ్ఛమైన దైవభావనను కలుషితం చేస్తాయి.

బహుదైవాలను గురించిన సిద్ధాంతాలు, వాదనలు **"ఒకే దేవుడు"** అన్న వాస్తవం ముందు వెలవెలబోతాయి. దేవుడు ఒక్కడు కాదని అనుకొంటే ఇక దేవుళ్ళ సంఖ్యకు హద్దు అనేదే ఉండదు. ఒకే దేవుడు అన్న సిద్ధాంతంలోని ఔన్నత్యం కొట్టవచ్చినట్లు కనబడుతుంది. అనేక దేవుళ్ళు అన్న సిద్ధాంతంలో పస లేదన్నది స్పష్టంగా అర్థమవుతుంది.

దేవునికి విధేయత చూపడమంటే నియంతల నుంచి, మానవ కల్పిత శాసనాల నుంచి, నిరంకుశ పాలకుల నుంచి స్వేచ్ఛ పొందడమే. బానిసత్వం అన్నది కులీన వర్గం పాలనకు సంబంధించినది అయినా ప్రజాస్వామ్యం ముసుగులో ఉన్నదయినా మరేదయినా సరే ఇస్లాం నిరాకరిస్తుంది. అది దేవుని పరిపాలన (థియోక్రసి)ని బోధిస్తుంది.

ఫ్యూడల్ ప్రభువులు, స్వార్థ ప్రయోజనాలు, కార్మిక నియంతృత్వం లేదా సైనిక నియంతృత్వం ఏవయినా సరే ఇస్లాం ముందు తల వంచక తప్పదు. ఇస్లాం మనిషిని బంధించిన శృంఖలాలన్నింటిని ఛేదిస్తుంది. "లాఇలాహ" అంటే దేవుళ్ళు, శక్తులు, శాసనకర్తలు ఎవరూ లేరు అన్న నినాదంతో మానవ సమానత్వాన్ని బోధిస్తుంది ఇస్లాం.

ఇక "ఇల్లల్లాహు" (అల్లాహ్ తప్ప). అంటే అల్లాహ్ ఒక్కడే దేవుడు, ఆరాధ్యుడు, సర్వశక్తిమంతుడు, శాసనకర్త, సృష్టికర్త అని అర్థం.

అగోచరమైన దేవునికి పూర్తిగా అంకితమవ్వడం ద్వారా మనిషి స్వేచ్ఛా జీవిగా బ్రతకాలని ఇస్లాం పిలుపునుస్తుంది. దృగ్గోచరాలయిన దేవుళ్ళెవ్వరికీ విధేయత చూపరాదని బోధిస్తుంది. అయితే ఇస్లాం ఎలాంటి క్రమశిక్షణా రహితమైన జీవితాన్ని అంగీకరించదు. సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు, పుట్టుక నుండి గిట్టే వరకు అన్ని సమయాలకు సంబంధించిన నియమ నిబంధనలను ఇస్లాం నిర్ణయించింది. ఇలాంటి సమగ్రమైన నియమావళి, పాలకులు-పాలితులు అందరికీ వర్తించే సువ్యవస్థ మరే ఇతర మతాల్లో కానరాదు.

ధర్మోపదేశాలను ఏమతమయినా ఇస్తుంది. ఏ వ్యక్తి అయినా ఇస్తాడు. అయితే ఇస్లాం ఉపదేశాలు మహాప్రవక్త ముహమ్మద్(స) కాలంలో ఆయన జీవిత విధానాల ద్వారా సత్యాలని నిరూపణయ్యాయి. ఆయన తాను బోధించిన ప్రతిదీ ఆచరించి చూపారు. ఆయన తాను ఆచరించినదే బోధించారు. అందుకే ఆయన జీవితం యావత్తు మానవాళికి అత్యున్నత ఆదర్శం అయ్యింది.

అయితే ఆయన జీవితం 7వ శతాబ్దినాటి ప్రజలకు మాత్రమే ఆదర్శమా? కేవలం అరేబియా దేశానికి మాత్రమే వర్తించే ఆదర్శమా? ఆయన ఆచరించి చూపిన ఆదర్శ జీవితం, ఆయన పరమపదించడంతోనే ముగిసిపోయిందా? కాదు, శతాబ్దాలుగా ఆయన చూపిన ఆదర్శనీయ విశ్వాసాలు, నడవడి, జీవ నదిలా ముస్లిం సమాజంలో నిరంతరం ప్రవహిస్తూ వస్తున్నాయి. ఇతర మతధర్మాలను పరిశీలిస్తే ఆయా మతాల బోధకులు తమ అడుగుజాడల్లోనే అనుయాయులు నడవాలని కఠినంగా చెప్పలేకపోయారు. ఎందుకంటే ఆయా బోధకులు సాధుజీవనాన్ని, సన్యాసాన్ని అవలంబించి బ్రతికారు.



కాని, కుటుంబ జీవనం, సంసారం, లైంగిక క్రియ అన్నింటా ఆదర్శవంతమైన పాఠాలను అందించిన మత ప్రవక్త ఒక్క ముహమ్మద్(స) మాత్రమే. ఆయన జీవితం ఒక తెరచిన పుస్తకం. శ్రద్ధగా చదివి అర్థం చేసుకొని ఆచరించవలసిన జీవితం. దైవ విశ్వాసులు సంసార జీవితాన్ని సైతం గడపడానికి ఆదర్శనీయ మార్గాన్ని చూపే పుస్తకం అది.

ఇస్లాం-సంసార జీవితం గడిపేవారి ధర్మం

ఇతర మతాలు సంసార జీవితానికి, మత విశ్వాసాలకు, ఆరాధనలకు మధ్య ఎలాంటి సామిప్యాన్ని చూపవు. ప్రాపంచిక జీవితం అన్న జంఝాటం నుంచి సాధ్యమైనంత త్వరగా బయటపడాలని బోధిస్తాయి. కాని, ఇస్లాం విశ్వాసాలు, ఆరాధనల గురించి నొక్కి చెప్పినప్పటికీ, మనిషి సంసార జీవితాన్ని ఆరాధనలకు సమానంగానే భావిస్తుంది.

ధర్మం అంటే ఇతర మతాల ప్రకారం మనిషికి దైవానికి మధ్య వ్యక్తిగత సంబంధమే. కాని ఇస్లాం తన అనుయాయులను ప్రాపంచిక జీవితంలోని విధులు, బాధ్యతలను దైవాదేశాల ప్రకారం నిర్వర్తించాలని బోదిస్తుంది.

ఇతర మతాలు వాస్తవాలకు దూరంగా నిలబడివుంటే ఇస్లాం ప్రాపంచిక జీవనంలోని వాస్తవాలకు అతి దగ్గరగా నిలబడి ఉంది.

ఇస్లాం పరలోకాన్ని పట్టించుకోదా అని కొందరు అభిప్రాయపడవచ్చు. కాని, ఖుర్ఆన్‌లోని ప్రతి అధ్యాయంలో తరచుగా మరణానంతర జీవితం గురించి, తీర్పుదినం గురించి, స్వర్గ నరకాల గురించి ప్రస్తావించింది.

పైగా ఇస్లాంలోని అత్యంత శ్రేష్ఠమైన, అందమైన భావన ఏమిటంటే– పరలోకంలో సుఖవంతమైన శాశ్వత జీవితం లభించాలంటే, ఇహలోకంలో పవిత్ర జీవితాన్ని గడపాలి. నిజాయితీ, సద్వర్తనలు లేని ప్రాపంచిక జీవితం, దైవవిశ్వాసాలు దీర్ఘకాలం ఉండవు. ఇస్లాం ప్రకారం ప్రాపంచిక జీవితం పరలోకంపై ఆధారపడి లేదు. అలాఅని ప్రపంచంలో జీవితం స్వతంత్రంగానూ లేదు. ఈ రెండు జీవితాలు ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉన్నాయి.

(సశేషం)

august 2012.indd 16 8/1/12 1:05 PM

ఐపిసి జహ్రా బ్రాంచీ

ఆధ్వర్యంలో .....

ఐపిసి జహ్రా బ్రాంచీ ఆధ్వర్యంలో 28-6-2012 గురువారం ధర్మప్రబోధకులు సయ్యిద్ అహ్మద్ మరియు షేక్ బిలాల్ సారథ్యం లో ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన **'మేరాజ్ సందేశం'** అన్న ఈ కార్యక్రమంలో 75 మంది హాజరయ్యారు. సభికుల్ని ఉద్దేశించి మౌలానా అబ్దుల్ హఫీజ్ గారు మరియు మౌలానా సయ్యిద్ అహ్మద్ గారు ప్రసంగించారు.

అలాగే 21-07-2012 శనివారం రమజాన్ పరిచయం అన్న అంశంపై అమ్గరా ఐపిసి కార్యాలయంలో ఓ కార్యక్రమం నిర్వ హించబడింది. ఆద్యంతం విజ్ఞానదాయకంగా సాగిన ఈ కార్య క్రమంలో దాదాపు 70 మంది పాల్గొన్నారు. తెలుగు మరియు ఉర్దూ భాషల్లో ఐపిసి ధర్మప్రబోధకులు సయ్యిద్ అహ్మద్ గారు ప్రసంగించారు.






ఐపిసి సిటీ బ్రాంచీ ఆధ్వర్యంలో

'రమాజాను మాసానికి స్వాగతం'

ఐపిసి సిటీ బ్రాంచీ ఆధ్వర్యంలో 13-07-2012 శుక్రవారం **'రమజాను మాసానికి స్వాగతం'** అన్న అంశంపై ఓ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమంలో 40 మంది న్యూ ముస్లిం సోదరులు హాజరయ్యారు. బ్రదర్ అబ్దుర్రహ్మాన్ ఖుర్ఆన్ పారాయణంతో ప్రారంభమయిన ఈ కార్యక్రమంలో తర్వాత ఐఎసి ధర్మప్రబోధకులు సయ్యిద్ అహ్మద్ గారు, ఆ తరువాత భారత దేశం నుండి విచ్చేసినటువంటి ప్రముఖ అతిథి సయ్యిద్ అహ్మద్ (బాబుభాయి) గారు ప్రసంగించగా చివర్లో పవర్ పాయింట్ ప్రజంటేషన్ సయ్యిద్ అబ్దుస్సలామ్ ఉమ్రీ గారు నిర్వహించారు.






august 2012.indd 17 8/1/12 1:06 PM



(గత సంచిక తరువాయి భాగం)

నరక కూపం

నిశి రాత్రి, పూర్ణ చంద్రుడు నడినెత్తిన వెలుగుతున్నాడు. స్మశానం నిర్మానుష్యంగా ఉందిగాని నిశ్శబ్దంగానయితే లేదు. కీచురాళ్లు నలుదిక్కుల నుంచీ గీపెడుతున్నాయి. ఒక నల్ల కుక్క వెచ్చని చోటు గా చూసి చుట్ట చుట్టుకుని పడుకుని మధ్య మధ్యలో తల ఎత్తి చంద్రునికేసి మొరచాచి ఏడుస్తోంది. చెట్ల మీద నిద్రపోయే పక్షులు మధ్య మధ్య కదలి రెక్కలు టపటపాలాడించి మళ్ళి జోకొడుతు న్నాయి. స్మశానంలో ఉన్న రాతి, మర్రి వగైరా చెట్ల ఆకుల సందుల నుంచి ఊడల్లాగా జారే చంద్రకిరణాలను చూడండి అదుగో అక్కడ పూర్వ వైభవాన్ని గుర్తు చేస్తూ ఓ పాడు పడ్డ బంగ్లా. ఒకప్పుడు కళా కాంతులీనిన ఆ ఇల్లు ఇప్పుడెలా ఉందో! అది ఇల్లు కాదు; అదో సమాజం!!

ఈ ఇంట్లో ఒకప్పుడు మనుషులున్నారంటే నమ్మశక్యం కాదు. ఈ బావిలో నీళ్ళు తాగారంటే అవునా అనిపిస్తుంది. ఈ ఇంటి ఆవర ణంలో మానవాళికి పనికొచ్చే పూల చెట్లు, కాయల చెట్లు పెరిగా యంటే కాబోలనుకుంటాము. ఒకప్పుడు అది ప్రకృతి అంతటి నిర్మ లంగా వర్ధిల్లిందంటే ఇట్టే నవ్విపోతాము. ఒకప్పుడు ఈ ఇంటిని చూసి మనుషులు గర్వపడేవారు. దీన్ని చూడగానే బలహీన వర్గాల ప్రాణాలు లేచి వచ్చాయి. ఈ ఇంటిని వీడి వెళ్ళాలంటే మనుషులు హృదయాలు పుట్టెడు దుఃఖంతో కృంగి పోయేవి అంటే ఏదో కథ చెబుతున్నారనుకుంటారు. అట్టి వైభవంతో అలరారి ఆ ఇల్లు ఇలా కళాహీనంగా మారడానికి కారణం అందులో నివాసం ఉన్న మను ష్యులే. ప్రస్తుతం ఇక్కడ నివసించే క్రిమికీటకాలు చెయ్యని అత్యాచా రాలు, విరజిమ్మని విషవాయువులు, అడవిలోని మృగాలు సయితం ఎరుగని అఘాయిత్యాలు ఆ ఇంట్లో మనుషులు చేశారు.

ఒకనాటి కాళరాత్రి ఈ వసారాలోనే ఒక అత్త కొడుకులు కలిసి నిండు శూలాలతో ఉన్న కోడలు పిల్లను నిప్పంటి, దాన్నో ప్రమాదం గా చిత్రీకరించి, లేని ప్రేమను నటిస్తూ రోధించి చుట్టప్రక్కల జనాల ఆమోదాన్ని పొందారు. అది జీవితావసరమయిన హత్య కాదు.... నిజం నిప్పులా వారిని వెంటాడింది. హత్య చేసిన ఇద్దరూ ద్వీపాంత రం తరలి వెళ్లి పోయారు. చట్టం నుంచి తప్పించుకున్నామనుకు న్నారు.

ఈ ఇల్లు యుద్ధరంగంగా చాలా సార్లే మారింది. ఇక్కడ మను షులు కలిసిమెలిసి బ్రతకలేని పశువులు, కలిసుంటే సౌఖ్యం, భాగ్యం లభిస్తుందన్న మాటే వారు ఎరుగరు. ఈ ఇంటి ఆవరణంలో చెప్పరాని అత్యాచారాలు జరిగాయి. కొడుకులు భార్యల కొంగున చేరి కన్నవారి మీదే కన్నెర్రజేశారు. వారిని తిరిగిరాని లోకాలకు సాగనంపారు. వారిని అనుమానించారు, వీధిలోకి ఈడ్చి అవమా నించారు. స్టోరు రూములో పెట్టి గొళ్ళాలు పెట్టారు. తల్లిదండ్రులని చూడకుండా అమానుషంగా తన్నారు. దిక్కులు పిక్కటిల్లేలా అరచి నా కాపాడే నాధుడే లేక వారు గోడలకు కరచుకొని విలవిల్లాడి పోయారు. ఎముకలు ఉడిగిన దేహాలు...ఎన్ని హింసలని భరి స్తాయి...అలా...అలా...ఒకరోజు వారి ప్రాణాలు గాల్లో కలిసిపో యాయి.

ఈ ఇంటి పడక గదిలో భ్రూణ హత్యలు సయితం చాలానే జరి గాయి. గర్భంతో ఉన్న శిశువు ఆడపిల్ల అని తెలిసి దాన్ని హత మార్చడానికి ఈ ఇంట్లో గూడుపుఠానీలు జరిగాయి. ఒకప్పుడు **'దేహీ అన్నవారికి నహీ'** అనడం ఎరుగని ఆ ఇంట్లో దమన కాండ లు, దహనకాండలు అనేకమే జరిగాయి. ప్రస్తుతం సజ్జనులయిన వారి పూర్వీకులు స్వర్గ ద్వారాల వద్ద ఉంటే, అప్రయోజకులయిన, అసమర్థులయిన వీరేమో నరక ద్వారానికి సమీపంలో ఉన్నారు. దైవదూతలు ఇలా అడుగుతున్నారు: **"ఎపుడో ఒకప్పుడు మీరు ఈ దినాన్ని కుడా చూడవలసి వస్తుందనీ, మిమ్మల్ని హెచ్చరించిన ప్రవ క్తలు, వక్తలు మీ వద్దకు రాలేదా?".**

'ఎందుకు రాలేదు? హెచ్చ రించేవాడు వచ్చాడు. కాని మేమే అతన్ని ధిక్కరించాము. 'అల్లాహ్ దేనినీ అవతరింపజేయలేదు. మీరే అపమార్గానికి గురయి ఉన్నార'ని (అవహేళనగా) అనేశాము" అని **వారు (తమ నిర్వాకాన్ని) ఒప్పుకుంటారు".** (ముల్క్: 9)

వారు ఇంకా ఇలా అంటారు: **"మేము విని ఉంటే లేదా బుద్ధి పెట్టి ఆలోచించి ఉంటే (ఈ రోజు ఇలా) నరకాగ్నికి ఆహుతి అయిన వాళ్ళతో చేరేవాళ్ళం కాము. ఆ విధంగా వారు తమ తప్పులను (పాపాలను) ఒప్పుకుంటారు. అప్పుడు 'నరక వాసులు (దైవ కారు ణ్యానికి) దూరమవుగాక!" (అని అనబడుతోంది.)"**

(ముల్క్: 10, 11)

august 2012.indd 18 8/1/12 1:06 PM

నరకం–అది చాల భయంకరంగా, అంధకారంగా ఉంటుంది. **"అది కోటవలే పెద్ద పెద్ద నిప్పురవ్వలను విసురుతూంది. (ఆ నిప్పు పగిలి మరిన్ని కణాలను వెదజల్లుతుంది) ఆ రవ్వలు పశుపు పచ్చని ఒంటెలవలే కనిపిస్తాయి".** (ముర్సలాత్: 32,33) "మీకు పూర్వం గతించిన జిన్నాతుల, మానవుల సమూహాలతో చేరి, (వారితోపాటు) మీరు కూడా నరకంలోకి ప్రవేశించండి" అని అల్లాహ్ వారితో అంటాడు. వారిలోని ప్రతి సమూహమూ అందులో (నరకంలో) పడుతున్నప్పుడు, తన సమూహానికి శాప నార్థాలు పెడుతుంది. ఆఖరికి వారంతా అందులో చేరిపోయిన తర్వాత, తరువాతి వారు మొదటివారినుద్దేశించి, **"ప్రభూ! మమ్మల్ని అపమార్గం పట్టించిన వాళ్ళు వీళ్ళే. కనుక వీళ్ళకు రెట్టింపు శిక్షను విధించు"** అని అంటారు. అప్పుడు అల్లాహ్ "అందరికీ రెట్టింపు శిక్షే పడుతుంది. కాని ఆ సంగతి మీకు అర్థం కాదు" అంటాడు. మరియు మొదటి వారు తమ తరువాతి వారినుద్దేశించి, **"మీకు మాపై ఎలాంటి ఆధిక్యతా లభించలేదు. కాబట్టి మీరు కూడా మీరు సంపాదించుకున్న దానికి ప్రతిఫలంగా శిక్షను రుచి చూడండి"** అంటారు.

(ఆరాఫ్: 38,39)

ఫలితం తెలిశాక సంజాయిషీలు మొదలయ్యాయి. తమ నాయక మన్యుల, గురుజనుల తప్పులు అప్పుడు వారి కంటికి కనబడ తాయి. ఈ నాయకాగ్రేసరులు తాము స్వయంగా చెడిపోవడమే గాకుండా తమ అనుచర గణాన్ని కూడా చెడగొట్టారు. కాబట్టి తమ అనుయాయులకన్నా ముందు 'నాయకులు' నరకంలో పడ వేయబడతారు. మధ్యవర్తులుగా వ్యవహరించి నరకం దాటించే స్తారు అన్న భ్రాంతిలో బ్రతికిన జనాలు తమకన్నా ముందు వారిని నరకంలో చూసి ఇలా వాపోతూ: **"మీరే గనక లేకుండా ఉంటే మేము విశ్వాసులయి ఉండే వాళ్లము".** అనంటారు.

(సబా: 31)

"ఏమిటి? మీ వద్దకు మార్గదర్శకత్వం వచ్చిన తర్వాత దాన్ని అవలంబించకుండా మేము మిమ్మల్ని ఆపామా? వాస్తవంగా మిరంతట మీరే అపరాధానికి ఒడిగట్టారు" అని పెద్దలు బల హీన జనాలకు సమాధానమిస్తారు. (సబా: 32)

మరి (దానికి బదులుగా) ఈ బలహీన ప్రజలు పెద్దవారితో ఇలా అంటారు: **"(లేదు లేదు) రేయింబవళ్ళు మీరు పన్నిన కుట్ర ఇది! అల్లాహ్‌ను తిరస్కరించమని, ఆయనకు సహవర్తులు గా ఇతరులను కల్పించని మీరు జారీ చేసిన ఆజ్ఞలే మా అవి శ్వాసానికి కారణభూతమయ్యాయి. (నరక) శిక్షను చూడగానే వారంతా లోలోపలే పశ్చాత్తాప పడతారు".** (సబా:33) తర్వాత ఆ పాలిత జనాలు: **"మా ప్రభూ! మేము మా సర్దారులకు, పెద్ద లకు విధేయత చూపాము. వాళ్ళే మమ్మల్ని సన్మార్గం నుంచి పెడదారి పట్టించారు. కనుక ఓ అల్లాహ్! వీళ్ళని రెట్టింపు శిక్ష విధించు. వీళ్లను తీవ్రంగా శపించు"** అనంటారు.

(అల్ అహ్జాబ్: 67,68)

అయితే ఇప్పుడు వారు వగచి లాభం లేదు. ఒకరినొకరు నిందిం చుకోవడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. మేలుకోవలసిన సమయంలో వీరు మేలుకోలేదు. వీరిలో ప్రతి ఒక్కరూ అపరాధే. ఎవరూ తక్కువవేమి తినలేదు. కనుక అందరికి ఏ మోతాదులో దరువు పడాలో ఆ మోతాదులో దరువు పడుతుంది.

ఒకనాటి కాళరాత్రి ఈ వసారాలోనే ఒక అత్త కొడుకులు కలిసి నిండు శూలాలతో ఉన్న కోడలు పిల్లను నిప్పంటి, దాన్నో ప్రమాదంగా చిత్రీకరించి, లేని ప్రేమను నటిస్తూ రోధించి చుట్టప్రక్కల జనాల ఆమోదాన్ని పొందారు. అది జీవితావసరమయిన హత్య కాదు.... నిజం నిప్పులా వారిని వెంటాడింది. హత్య చేసిన ఇద్దరూ ద్వీపాంత రం తరలి వెళ్లి పోయారు. చట్టం నుంచి తప్పించుకున్నామనుకున్నారు.

ఒండొకరిపై బురదజల్లే ఈ కార్యక్రమం నడుస్తూ ఉంటూంది. అంతలోనే వారు నరకాగ్ని గురవ్వడానికి అసలు సూత్రధారి అయిన షైతాన్ కనబడతాడు. అప్పుడు వారంతా కూడబలుక్కుని తమ పాపాల నిందను అతడిపై వెయ్యాలాని ప్రయుత్నిస్తారు. తరు వాత ఏం జరుగుతుంది?

సమస్త వ్యవహారంపై తిర్పు జరిగిపోయిన తరువాత షైతాన్ ఇలా అంటాడు: **"అల్లాహ్ మీకు సత్యబద్ధమయిన వాగ్దానం చేశాడు. నేను మాత్రం మీకు చేసిన వాగ్దానాలకు విరుద్ధంగా ప్రవర్తిం చాను. నాకు మీపై ఎలాంటి అధికారమూ లేదు. కాకపోతే, నేను మీకు పిలుపునిచ్చాను. మీరు నా మాటను అంగీకరించారు. కాబట్టి మీరు (ఇప్పుడు) నన్ను నిందించకండి; మిమ్మల్ని మీరే నిందించుకోండి. మీ మొరలను నేను ఆలకించలేను. ఇంతకు మునుపు మీరు నన్ను దైవత్వంలో భాగస్థునిగా నిలబెట్టారన్న విషయాన్ని నేను ఎంత మాత్రం ఒప్పుకోను. నిశ్చయంగా అటు వంటి దుర్మార్గుల కోసం వ్యధాభరితమయిన శిక్ష ఉంది".**

(ఇబ్రాహీమ్: 22)

సోదరా! సోదరీ! ఆలోచించు....పదే పదే తల దువ్వుకుంటూ అద్దమందు నీ ముద్దుమోముగని మురిసిపోయే వాడివి కదా! ధనాన్ని కూడబెట్టి మాటిమాటికీ లెక్కబెట్టి ఉంచేవాడివి నీవే కదా! నీ ధనం, నీ అందం నీకు ఏ విధంగాను పనికి రాదు. ఐహిక సకల భోగభాగ్యాలను అనుభవించిన ఓ మనిషీ! ఈ రోజు నరక వాసుల తొడిగే దుస్తులు, తీసుకునే ఆహారం ఎలా ఉంటుందో ఒక్కసారయినా ఆలోచించావా? వారు ఎక్కడ విశ్రాంతి తిసుకుం టారో, ఎక్కడ నిద్రిస్తారో? వారికి లభించే నీడ ఎటువంటిదో ఒక్క క్షణమయినా ఊహించావా? నా మాటలకేం గానీ, అల్లాహ్ మాట ల్లోనే వారి అవస్థ గురించి తెలుసుకో!

"వారి కొరకు అగ్ని వస్త్రాలు కత్తిరించబడి ఉంటాయి". ప్రపం చంలో ఉన్న అగ్ని నరకాగ్ని యొక్క 70వ భాగమని ప్రవక్త (స) సెలవిచ్చి ఉన్నారు. ఇహలోకాగ్నియే ఇంత దారుణంగా ఉంటే, ఇక నరకాగ్ని ఎంత భయంకరంగా ఉంటుందో ఆలోచించండి. **"వారికి నరకాగ్నే పాన్పు, నరకాగ్నే దుప్పటి".** అంటే వారు నర కాగ్నినే దుస్తులుగా ధరిస్తారు. నరకాగ్నిపైనే నిద్రిస్తారు. నరక నిప్పునే దుప్పటిగా కప్పుకుంటారు. మరి వారి కోసం నీడ ఉండదా? అంటే, ఉంటుంది–వారి మీద నిప్పు నీడవలే పైనుండి, క్రింద నుండి కూడా క్రమ్ముకుని ఉంటుంది. ముందు నుండి, అగ్ని, వెనుక నుండి అగ్ని, కుడివైపు నుండి అగ్ని, ఎడమ వైపు నుండి అగ్ని, ఎటు చూస్తే అటు అగ్నే అగ్ని కురుస్తూ ఉంటుంది. ఆ రోజు చోటు చేసుకునే ఈ పర్యవసానం గురించే అల్లాహ్ తన దాసులను హెచ్చరిస్తున్నాడు: **"వాటి యాతన గురించి అల్లాహ్‌తన దాసులకు భయపెడుతున్నాడు. ఓ నా దాసులారా! అందుకే నా పట్ల భయం భక్తులు కలిగి ఉండండి".** (జుమర్:16)

(సశేషం)

august 2012.indd 19 8/1/12 1:07 PM

11వ పేజీ తరువాయి భాగం

(ఇస్లాం, ముస్లిం, జిహాద్ - వాస్తవికత)

ఓ కృష్ణమూర్తి! యుద్ధమైదానంలో సమకూడిన నా బంధు జనుల ను చూచి నా అవయవములు పట్టుదప్పుచున్నవి! శరీరమందు వణుకు పుట్టుచున్నది. గగుర్పాటు కలుగుచున్నది. గాండీవము చేతి నుండి జారిపోవుచున్నది, చర్మము మండుచున్నవి, నిలబ డుటకైనను నాకు శక్తి లేకున్నది. మనస్సు గిర్రున తిరుగు చున్నది. (చూడండి గీతామకరందం పేజీ 206-207లో కృష్ణా! నేను విజయమునుగాని, రాజ్యముగాని, సుఖములను గాని కోరను, రాజ్యముతో గాని, భోగములతో గాని జీవితముతో గాని మనకేమి ప్రయోజనము? (పేజీ:208)

కనికరముతో కంటనీరు పెట్టుకొని వ్యాక్యులత్వముజెంది దు:ఖి స్తున్న అర్జునుని చూచి శ్రీకృష్ణుడు ఇలా అన్నాడు. (పేజీ: 216) ఓ అర్జునా! "కశ్మలమిదమ్" పిరికితనము, మనోవ్యాకుల్వత్వము స్వర్గీప్రాప్తికి భంగకరమైనవి.

"అనార్యజుష్టమ్" ప్రపంచంలో రెండు తెగలు వారు మాత్రమే కలరు. ఆర్యులు, అనార్యులు, సన్మార్గము అవలంబించువారు. పవిత్రతను జేబట్టువారు, ప్రకాశమును వ్యాపించువారు, ధైర్యము ఉత్సాహము కలిగియుండువారు ఆర్యులు. దుర్మార్గము అవలం బించువారు, అపవిత్రతను, కశ్మలము(పిరికితనము)ను జేబట్టు వారు. అంధకారమును వాంచించువారు, అధైర్యము, నిరుత్సా హము నిరంతరభీతి కలిగియుండువారు అనార్యులు. తాము ఆర్యుల తెగలో చేరియున్నారా లేక అనార్యుల తెగలో చేరి యున్నారా అని ప్రతివారు తమ్ముతాము ప్రశ్నవేసుకొని ఆర్యులు గనుండుటకే యత్నించవలెను.

(చూడండి గీతామకరందం పేజి 217లో)

శ్రీకృష్ణుడు ఇంకా ఇలా అన్నారు:

ఓ అర్జునా! "క్లైబ్యమ్" నపుంసకత్వము, పౌరుషము లేకుండుట, ఇదినీకు తగదు, నీచమగు ఈ మనోదుర్భలత్వము వీడి యుద్ధము చేయుటకు లెమ్ము (చూడండి218)

ఓ అర్జునా! ధర్మాత్ ధర్మా యుద్ధముకంటే శ్రేయస్కరమైనది మరియొకటి లేదు. (2:31)

"స్వర్గద్వారమపావృతమ్' తెరవబడిన స్వర్గ ద్వారము (2:32)

'కౌన్తేయ' ఓ అర్జునా! 'హతోవా' ఈ ధర్మ యుద్ధంలో నీవు శత్రువులచే చంపబడితే 'ప్రాప్స్యసే స్వర్గం' స్వర్గం పొందగలవు.

'జిత్వావా' ఒకవేళ నీవు జయిస్తే 'భోక్ష్యసే మహీమ్' భూలోకరాజ్యము అనుభవించెదవు.

కావు దృఢనిశ్చయముతో 'తస్మాదుత్తిష్ఠ' లెమ్ము దుష్టశక్తులపై విజృభించుము. (2:37)



10వ పేజీ తరువాయి భాగం

అందరివాడు అంతిమ దైవ ప్రవక్త (స)

నా ఈ మాటలు ఆ హిందూ పండితుని సంతృప్త పరచాయి. అయితే ముహమ్మద్(స) ను దైవప్రవక్తగా తానెందుకు అంగీకరిం చాలని ప్రశ్నించాడు.

నేను చెప్పాను, "మీరు మీ తోటలోని పూలకన్నా ఇస్లాం బోధ నలు మీ హృదయానికి దగ్గరగా ఉన్నాయని ఒప్పుకుంటే, ఈ ఇస్లాం బోధనల పూదోటకు తోటమాలి లాంటివారు మహా ప్రవక్త. ఆయన మీ జీవితవిధానానికి అవసరమైన సలహాలిస్తారు. చెడులు, అనవసర విషయాల గురించి హెచ్చరిస్తారు. చెడులను దూరం చేసుకోండని, మంచిని పెంపొందించండని బోధిస్తారు.

"ఎవరయినా బోధకుడు చెడు గురించి, దుర్మార్గం గురించి హెచ్చరించినా మీరు ఆ చెడులను స్వీకరిస్తారా?

"అతడు మీకు సన్మార్గాన్ని చూపితే మీరు ముఖం తిప్పు కుంటారా?"

నా ఈ ప్రశ్నలకు ఆ హిందూ పండితుని మౌనమే సమాధాన మయ్యింది. అతడి మౌనం అతడి మనోభావాలకు అద్దం పట్టింది. అతని మనస్సు మెత్త బడిందని, సన్మార్గాన్ని స్వీకరిం చడానికి సిద్ధమవుతోందని అర్థమయ్యింది.

ఆ తర్వాత నేను అతనితో ఇంకా మాట్లాడుతూ హిందూ సమాజం ముఖ్యంగా దక్షిణ భారత దేశంలోని సమాజం, మిగి లిన ప్రపంచంతో పోల్చితే విశాల దృక్పథం కలిగిన సమాజమనీ, ఒక మంచి బోధకుడు చెప్పే మాటలను అతడు ఏ జాతికి, ఏ ప్రాంతానికి చెందిన వాడైనా హిందువులు అంగీకరిస్తారని అన్నాను. కాబట్టి దైవప్రవక్త ముహమ్మద్(స) బోధనలు సత్యాలు, మంచి మాటలని గుర్తిస్తే మరుక్షణం హిందువులు ఆయన్ను తమ ప్రవక్తగా అంగీకరిస్తారని అన్నాను నేను.

ఆ హిందూ పండితుడు దీర్ఘమైన ఆలోచనతో ఆలకించాడు. దైవం తలిస్తే, సమీప భవిష్యత్తులో హిందువులు కూడా మహాప్రవక్త ముహమ్మద్(స)ను తమ ప్రవక్తగా అంగీకరిస్తారు.

(ఆ సమయం ఎంతో దూరంలో లేదు ఇన్ షాఅల్లాహ్!)

august 2012.indd 20 8/1/12 1:07 PM

పర్వదినం

ఆదేశాలు, నియమాలు

నెల రోజుల ఉపవాసాలను విరమించిన శుభ సందర్భంగా అల్లాహ్ ముస్లింల కోసం ఒక ఉత్సవ దినాన్ని నిర్ధారించాడు. అదే ఈదుల్ ఫిత్ర్. రమజాను శుభాలను ఆస్వాదించే సువర్ణావకాశం లభించినందుకు దాసులు తమ ప్రభువుకు కృతజ్ఞతలు తెలుపుకోవటం, శ్రద్ధాభక్తుల నివాళిని ఘటించటం దీని అసలు ఉద్దేశం. ఈదుల్ ఫిత్ర్ హిజ్రీ 2వ సంవత్సరం నుండి షరీయత్ బద్ధమయింది.

"అల్లాహ్ మీకు ఈ రెండు దినాలకు బదులుగా ఇంతకన్నా శ్రేష్ఠమైన రెండు దినాలను నిర్ధారించాడు. అవే ఈదుల్ ఫిత్ర్, ఈదుల్ అజ్హా" అని మహనీయ ముహమ్మద్ (ﷺ) తెలిపారు.

ఈదుల్ ఫిత్ర్ ఎప్పుడు?

రమజాన్ నెల ముగిసి, షవ్వాల్ నెలవంక దర్శనమిచ్చిన మరునాడు ఉదయం ఈదుల్‌ఫిత్ర్ జరుపుకో బడు తుంది. అయితే శ్రేష్ఠసమాజ సభ్యులైన ముస్లింలు జరుపుకునే పండుగ వారి స్థాయికి తగ్గట్టుగానే ఉండాలి. అదెంతో సంస్కారవంతంగా ఉండాలి. 'అతి' ఎంత మాత్రం తగదు. అసభ్యకరమైన చేష్టలకు, ఆవేశపూరితమైన నినాదాలకు, అవాంఛ నీయమైన పోకడలకు పండుగలో ఎలాంటి చోటు లేదంటుంది ఇస్లాం. ఆనందం నిండిన క్షణాల్లో కూడా అధరాలు దేవుని స్తుతిగీతికనే ఆలాపిం చాలి. అందుకే పండుగ నమాజ్ కోసం ఈద్‌గాహ్‌కు బయలుదేరినపుడు ముస్లిం లు ఈ విధంగా తక్బీర్లు పలుకు తూ ఉంటారు – **అల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్ – లాఇలాహ ఇలాహ ఇల్లల్లాహు వల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్ వ లిల్లాహిల్ హమ్ద్.**

పండుగ నమాజు వేళ

దీనికి సంబంధించి హాజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ బసర్ (رضي الله عنه) గారి ప్రామాణిక హదీసు ఇలా ఉంది: "మేము మహా ప్రవక్త (ﷺ)తో కలిసి పండుగ నమాజు చేసేవాళ్ళం. చాష్ట్ వేళ అయ్యే సరికి ఈ నమాజు ముగిసేది".

(సహీహ్ అబూ దావూద్)

పండుగ నమాజ్ ఎక్కడ చేయాలి?

ఈద్ నమాజ్ ఇరుకైన జనవాసాలలో కాకుండా విశాలమైన బహిరంగ ప్రదేశాలలో (మైదానాలలో) చేయటం ఉత్తమం. ప్రవక్త (ﷺ) సంప్రదాయం కూడా ఇదే. ఒకవేళ పట్టణాలలో అలాంటి అవకాశం లేనప్పుడు స్థానిక పెద్ద మస్జిదులలో ఈద్ నమాజ్ చేయాలి. తమ పేటల్లోని చిన్న చిన్న మస్జిదులలో, ముసల్లాలో అనుదినం నమాజ్ చేసేవారు కూడా ఈద్ నమాజ్ కోసం ఈద్‌గాహ్‌కో, పెద్ద మస్జిద్‌కో తరలి రావాలి.

షరీయతు పరంగా పండుగ నమాజ్...

షరీయతు పరంగా నమాజ్ పండుగ సున్నతె ముఅక్కద. పండుగ నమాజు ప్రత్యేకత ఏమిటంటే దీని కోసం అజాన్ పిలుపుగానీ, ఇఖామత్ ప్రకటన గానీ ఉండదు. 'అస్సలాతు జామిఅతున్' అంటూ డిక్లరేషన్ కూడా చేయబడదు. "నేను దైవ ప్రవక్త (ﷺ)తో కలిసి పలు మార్లు పండుగ నమాజు చేశాను. కాని ఏ ఒక్కసారి కూడా అజాన్, ఇఖామత్‌లు చెప్పలేదు.

ఈద్ నమాజ్ విధానం

పండుగ నమాజు రెండే రెండు రకాతులు. అయితే రెండు రకాతుల్లోనూ మామూలు కు భిన్నంగా కొన్ని 'అదనపు తక్బీర్లు' ఉంటాయి.

ఏ సూరాలు పఠించాలి?

పండుగ నమాజులో ఖుర్‌ఆన్ బిగ్గరగా పఠించాలి. దైవప్రవక్త (ﷺ) మొదటి రకఅతులో ఫాతిహా సూరాతో పాటు అల్ ఆలా సూరాను, రెండవ రకాతులో ఫాతిహా సూరాతో పాటు అల్ ఘాషియా సూరాను పఠించేవారు. అప్పుడప్పుడూ మొదటి రకాతులో ఖాఫ్ సూరా, రెండవ రకాతులో ఇఖ్తరబతిస్సాఅతు సూరాను కూడా పారాయణం చేసేవారు.

(జాదుల్ మఆద్ -1/431)

పండుగ ప్రసంగం

పండుగ నమాజు అనంతరం ఉపన్యాస కుడు (ఖతీబ్) సభికులను ఉద్దేశ్యించి ప్రసంగించటం సంప్రదాయం (సున్నత్).

ప్రసంగించవలసిన తీరు

పండుగ నమాజ్ సందర్భంగా మొదట నమాజ్ చేయబడుతుంది, ఆ తర్వాతే ప్రసంగం.

జుమాలో రెండు ఖుత్బాలుంటాయి. కాని పండుగ సందర్భంగా ఒకే ఒక ఖుత్బా ఇవ్వబడుతుంది. పండుగ నమాజు సంద ర్భంగా రెండు ప్రసంగాలు (ఖుత్బాలు) ఉన్నట్లు, రెండు ఖుత్బాలకు మధ్య ఉపన్యా సకుడు కొన్ని క్షణాలు కూర్చుని విశ్రాంతి తీసుకున్నట్లు ఏ ప్రామాణిక హదీసు ద్వారా కూడా రూఢీ కాలేదు.

august 2012.indd 21 8/1/12 1:07 PM

august 2012.indd 22

మానవాభ్యుదయం కోసం.....

భారత దేశ సత్పౌరులుగా సాత్విక ప్రేమతో, సేవాభావంతో, జ్ఞానంతో అనురాగ పరిధులు, ఆశయాలు చిన్నవిగా ఉండటం అపరాధమని గ్రహించాలి మనం.
మన దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం, మానావాభ్యుదయం కోసం, మానవీయ విలువలు నిండు వలువలు ధరించాలనే క్రాంత దృష్టి కోసం, లోక శాంతి కోసం ఆత్మ వంచన లేకుండా శ్రమించాలి మనం.



దేవా! మానవులు సమరస భావంతో, ఐకమత్యంతో జీవించే ఆలోచనల్ని, ఆచరణల్ని వారికివ్వు అని ప్రార్థించాలి మనం.
శాంతి విఘాతక శక్తుల్ని ఎదిరించగలిగే ధైర్యాన్ని, మనో స్థయిర్యాన్ని వారికివ్వు అని పండితుల్లోనూ, పామరుల్లోనూ 'ధనం కన్నా ధర్మం గొప్పదని', 'సమరంకన్నా, శాంతి గొప్పద'నే భావం నాటుకునేటట్లు చూడు అని దుఆ చేయాలి మనం.
ఓ కృపాసాగరా! మానవులు ఈ లోకాన్ని ఆనంద ధాత్రిగా త్వరలోనే మార్చుకునేటట్లు దీవించు స్వామీ! అని వేడుకోవాలి మనం.

రమజాన్ పండుగ మరియు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

8/1/12 1:07 PM